# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




దీపావళి
వివరాలు
కథ
క్విజోలు

ESSAY COMPETITION BY TFAS DETAILS ON PAGE 7


TFAS
C/O RAMA K. CHALIKONDA
1650 OHIO AVENUE
NORTH BRUNSWICK, NJ 08902



Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit# 55
SOMERSET, NJ


OCTOBER 1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి 6 అక్టోబరు 89 సంచిక: 10

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

1650 Ohio Avenue, North Brunswick, NJ 08902

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

Annual Events
Ms. Madhavi Vemuri
(201) 251-4983

Membership Services
Ms. Prema Reddy
(201) 876-9138

Special Programs
Dr. M.D.N. Rao
(201) 627-8245

Philanthrophic Projects
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

Youth Activities
Ms. Bharathi Kintala
(201) 580-0991



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


## మా మాట

క్షమాపణ: గత సెప్టెంబరు 89 నెల 13వ పేజీలోని "భగవంతుని సూక్తులను మనకు ప్రసాదించిన "శ్రీ హనుమత్ కాళీ వరప్రసాద బాబు" ముఖతః వెలువడినవి. అవి ప్రచురితం కాలేదు. ఇందుకు క్షంతవ్యులం.

మన హితాభిలాషి, మనకు మొదటి నుండి సహాయము నర్పిన ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకులు శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారికి ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు "కళాప్రపూర్ణ" (DOCTORATE) బహూకరించారు. ఆయన సెప్టెంబరు నెలలోనే హైదరాబాదులో షష్టిపూర్త్యుత్సవం ఘనంగా జరిగినది. తెలుగు కళా సమితి, తెలుగుజ్యోతి తరఫున ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు.

ఈ సంచికలో కొత్తలు పలు [illegible] ప్రచురింపబడినవి చదవగోరతాము.

కిదాంబి రఘునాథ్

## విషయ సూచిక:


1. మా మాట ... 4
2. అందమైన అనుభవం .. కథ .. రాచకట్ల లత ... 3
3. దీపావళి కార్యక్రమం ... 5
4. ESSAY COMPETITION ... 7
5. YOUR TAXES ... DAMA VENKAIAH ... 7
6. మాట చూడొచ్చారు .. బహుమతి కథ .. బులుసు వేంకటేశ్వర్లు ... 8,9
7. చలివేంద్రం .. బహుమతి కథ .. పెనుమాక నాగేశ్వరరావు ... 9
8. YOUR 20 QUESTIONS ... KU RAO ... 11
9. గళ్ళ నుడికట్టు - 19 .. బంగారు సరోజిని ... 11
10. సన్నిహిత సంబంధాలు .. కథ .. విజయ(శ్రీ) ... 12,13
11. మనీ-మనిషి-మనసు .. బహుమతి కథ .. ఎల్. ఉమాదే ... 15
12. ఆటబొమ్మలు .. బహుమతి కథ ... తపతి ... 17,19
13. బంగారు బొమ్మ .. బహుమతి కథ .. ముంగెవ గంగాధరరావు ... 18,19
14. వార్తలు ... 19
15. ఇందుప్రియ .. సీరియల్ .. పోటుబండ్ల విజయలక్ష్మి ... 23,24,25,26,27
16. [illegible] .. [illegible] ... 27
17. రామాయణ [illegible] .. ఎన్.వి. జానకి ... 29
18. [illegible] .. [illegible] ... 31
19. [illegible] .. [illegible] .. [illegible] ... 31
20. [illegible] .. గేయం .. దశరథ ... 31
21. Application Form ... 33
22. MATRIMONIAL ... 35
23. ANSWERS TO 20 QUESTIONS ... 36,37
24. QUESTION OF THE MONTH ... 37
25. [illegible] .. గేయం .. [illegible] ... 29



EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.

PLEASE PATRONIZE OUR ADVERTISERS......


"[illegible]"

[illegible]


The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

సుబ్బారావు బ్రహ్మచారి. అమ్మాయిల ప్రక్కన కూర్చొని సినిమా చూడటం అంటే మహా సరదా! ఆ రోజు సినిమా కెళ్ళిన సుబ్బారావు ప్రక్కన ఉన్న సీటు ఆపాడు. దాంట్లో ఎవరూ కూర్చోకుండా జాగ్రత్త పడ్డాడు. పిక్చర్ మొదలవుతుందనగా ఓ ఇరవై ఏళ్ళ అమ్మాయి వచ్చి "ఈ సీట్లో ఎవరైనా ఉన్నారండీ" అని అడిగింది. సుబ్బారావు ఎగిరి గంతేసినంత పనిచేసి "లేరండి, కూర్చోండి" అన్నాడు. ఆ అమ్మాయి కూర్చుంది. పిక్చర్ స్టార్టయ్యింది. ఇంక సుబ్బారావు ఆనందానికి అంతులేదు. ఆమెను తాకాలని పదే పదే ఆరాటపడుతున్నాడు. ఆమె చేయిమీద తనూ చేయి వేసి ఏదో విషయాన్ని ఆమెకు చెబుతున్నాడు. సుబ్బారావు

## అందమైన అనుభవం

ఆరాటాన్ని గమనించి ఆ అమ్మాయి ముసిముసిగా నవ్వు కుంది. ఇంతలోకే ఇంట్రవెల్ అయ్యింది. "సినిమా బాగుంది కదండీ" అన్నాడు సుబ్బారావు. "బాగుంది" అన్నదా అమ్మాయి. ఆమె వద్దన్నా వినకుండా కూల్ డ్రింక్స్ కూడా తెప్పించాడు. సినిమా మళ్ళీ మొద



లయ్యింది. ఏవేవో జోక్స్ చెప్పి ఆమెను నవ్వించాడు. సినిమా అయిపోగానే 'వెధవ సినిమా! ఇపుడే అయిపో వాలా' అని మనసులోనే తిట్టుకొని హాలు బయటకు నడిచాడు. ఆ అమ్మాయి జనంలో కలిసిపోయింది.

## రాచకట్ల లత

అమ్మాయిలతో సినిమా చూడటం ఎంత అందమైన అనుభవం అనుకొని తన అదృష్టానికి పొంగిపోయాడు. ఇంటికొచ్చేసి 'టైం ఎంతయిందబ్బా' అని వాచీ చూసు కునేసరికి వాచీ లేదు, వ్రేలికి ఉన్న ఉంగరమూ లేదు.

"అయ్యబాబోయ్" అని గట్టిగా కేకేసి ప్రక్కనే ఉన్న మంచంలో దభేలుమని పడ్డాడు పాపం సుబ్బారావు!!

## రెండు బోర్-డులు

ఒక సిటీ పార్కులో రెండు బోర్డులు యిలా తగిలించగా చూశాను.

ఈ పార్కులో గడ్డి పశువులకు మేపరాదు

-నగర మునిసిపాలిటీ

ఈ బోర్డును లక్ష్యపెట్టవద్దు

-పశువు








An Open Invitation to

# INVESTORS

## Princeton Area, New Jersey
## Laboratory/ Office/ Hi-Tech Building

**Owned by the world's largest Healthcare Products Company**

**32,000 sq.ft. set on a 4 acre lot. Located in the heart of the Science and Technology area (Exit 8 of NJ Turnpike)**

**Because of the rush plans of the owner, we could contract**

**to buy the property at a bargain price of 1.7 M.**

**Anticipated Closing Date: ~~October 1, 1989~~.** NOVEMBER, 1, 1989

For terms and benefits, please contact -

Yesu T. Das, Ph.D.
or Vijay T. Das
Innovative Scientific Services, Inc.
515 Blue Ridge Avenue
Piscataway, NJ 08854
(201) 699-1030 (Voice)
(201) 246-3930 (FAX)

# తెలుగు కళాసమితి
సమర్పించు
## "దీపావళి శోభావళి"
## నవంబరు 4 OR 5, 1989

స్థలము, సమయము విడిగా టపాకు పంపించబడుతుంది.
నాటిక, నృత్యనాటిక, గానము, నృత్యములు మొదలగునవి.
కార్యక్రమములో పాల్గొనదలచిన వారు శ్రీమతి మాధవి వేమూరి (201) 251-4983 or శ్రీ రామకృష్ణ చలికొండ, (201) 937-6991 ను పిలవండి.

THE TELUGU FINE ARTS SOCIETY
PROUDLY PRESENTS

A GRAND DEEPAVALI CELEBRATION
ON NOVEMBER 4TH OR 5TH NOVEMBER, 1989.

YOU WILL BE INFORMED ABOUT THE TIME AND PLACE BY FIRST CLASS MAIL WITHIN THE NEXT TWO WEEKS.

A PLAY, DANCE-DRAMA, SONGS, MUSIC AND OTHER ITEMS ARE PLANNED AS OF NOW. PLEASE CALL MS. MADHAVI VEMURI, (201) 251-4983 OR MR. RAMA K. CHALIKONDA OR MR. MAHESH SALADI (718) 956-9151.

PLEASE PARTICIPATE IN LARGE NUMBERS.

==================================================

**ELECTIONS TO THE TFAS BOARD OF TRUSTEES: 1990-1991. YOU WILL BE RECEIVING SPECIAL NOTICE ABOUT THE ELECTIONS IN THE FIRST WEEK OF OCTOBER, 1989. OCTOBER 27TH WILL BE THE LAST DATE FOR RECEIVING NOMINATIONS. YOUR PARTICIAPATION IS SOLICITED.**

%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%

## తెలుగు కళాసమితి ద్వారా
ప్రఖ్యాత గాయని **వాణీ జయరాం** గారి శాస్త్రీయ, కర్ణాటక, లలిత సంగీత కార్యక్రమము DECEMBER 3, 1989 at 2.30 P.M న్యూబ్రన్స్‌విక్, ఎడిసన్ ప్రదేశములలో. ఆర్షవిద్యాగురుకులం, ఉత్తర అమెరికా తెలుగు సంఘములలో కలిసి సమర్పిస్తున్న ఈ కార్యక్రమమునకు అందరూ విచ్చేసి జయప్రదము గావించండి. FOR INFO: DR MDN RAO: (201) 627-8245 or Mr. R.K. Chalikonda: (201) 937-6991.

**with pleassure** The Telugu Fine Arts Society presents CLASSICAL, LIGHT CLASSICAL MUSIC CONCERT BY **THE FAMOUS VANI JAIRAM** on DECEMBER 3, 1989, SUNDAY AT 2.30 P.M. IN NEW BRUNSWICK AREA. THE PLACE WILL BE ANNOUNCED SOON. PLEASE PARTICIPATE IN LARGE NUMBERS IN THIS UNIQUE CONCERT WHICH IS BEING ORGANIZED IN COOPERAION WITH **ARSHA VIDYA GURUKULAM AND THE TELULGU ASSOCIATION OF NORTH AMERICA.** Please call Dr. M.D.N. Rao (Special Programs Trustee, TFAS) (201) 627-8245 and/or Mr. Rama Chalikonda (President, TFAS) for further information.

%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%

Our life member from Colorado Springs, Dr. & Mrs. Chalapathi Rao Somayajula has added $500 additional to the KV Rao - Jyothi Rao Award given to Raja Lakshmi Award winner by TFAS. Another Life-Member, Dr. & Mrs. Sarma Modali, of Bowie, MD is presenting another $500 through Greater Washington Telugu Society. TFAS congratulates both the couples.

నవంబరు 19, 1989 న మదరాసులో రాజాలక్ష్మి ఫౌండేషన్ వారు జరుపుతున్న డా॥ బెజవాడ గోపాలరెడ్డి గారికి బహుమతి ప్రదానం జరుగుతున్నది. మన సభ్యులు ఆ సమయములో మద్రాసులో ఉన్న యెడల ఆ సభలో పాల్గొనమని రాజాలక్ష్మి ఫౌండేషన్ ఆహ్వానిస్తున్నది. నివాసానికి అయ్యే ఖర్చులను ఫౌండేషన్ భరిస్తుంది. వివరములకు DR KV Rao, (718) 886-4647 గారిని సంప్రదించండి.

On November 19, 1989, at a spcial function in Madras, RAJA LAKSHMI AWARD FOR 1989 will be presented to Dr. Bezawada Gopal Reddy. If any of our members are visiting Madras at that time, Raja Lakshmi Foundation invites them to attend the function as their guests. For further information, please contact Dr. K.V. Rao, (718) 886-4647.

మన తె.క.స. సమర్పించే DR KV RAO - DR JYOTHI RAO AWARD మొత్తానికి ($1500), కొలరాడోలోని మన సంఘ శాశ్వత సభ్యులు డా॥ సోమయాజుల చలపతిరావు దంపతులు ఇంకో $500 విరాళమిచ్చారు. వారికి తె.క.స అభినందనలను తెలుపుతున్నది. అదేవిధంగా మేరీల్యాండ్‌లోని మన సంఘ శాశ్వత సభ్యులు. డా. మొదలి శర్మ దంపతులు ఇంకో $500. వాషింగ్టన్ తెలుగు సంఘము ద్వారా సమర్పిస్తున్నారు. వారికి కూడా తె.క.స అభినందనలను తెలుపుతున్నది. వే.శ.

తెలుగు వారి కోసం ప్రత్యేకంగా

# TASNEEM, M.D.

**PEDIATRICS**

Infants, Children And Adolescents

OFFICE HOURS BY APPOINTMENT

136-30 SANFORD AVE., SUITE. B
FLUSHING, NY 11355

(718) 358-3100

---

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

I M P O R T E R

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

---

## BOJEDLA & COMPANY

PUBLIC ACCOUNTANT

Corporate Taxes — Partnership Taxes

Individual Taxes — Investment Analysis

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)

(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"

---

RK VIDEO DUB
PAL • NTSC • SECAM

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

## DIGITAL SYSTEM

**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")**

ASK FOR BELANI

## R.K. VIDEO DUB, INC.

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

**WE DO VIDEO COVERAGE OF WEDDINGS**
**$35 — 1/2 Hour (min. 3 Hrs.)**

***SPECIAL OFFER***

## GET $5 OFF

**Regular Price of $39.95 per tape up to 3 hours WITH THIS COUPON**

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

**EXTRA COPY $15 ONLY**

## THE TELUGU FINE ARTS SOCIETY CONDUCTS "ESSAY COMPETTION FOR HIGH SCHOOL STUDENTS" IN 1989. 

The Telugu Fine Arts Society is conducting an essay competion in English for children studying in High Schools in USA and Canada. We hope that this would continue to be an annual feature.

++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++

* The competition is open to all children studying in grades 9 - 12 of any school in US & Canada
* The essay should be type-written, double spaced and not to exceed 1000 words ( 4 pages). Name of the student, date of birth, social security number, grade, school and the home phone number should be provided with on a separate paper.
* **THE SUBJECT OFR THE ESSAY IS, "ROLE OF ASIAN INDIAN YOUTH IN NORTH AMERICAN SOCIETY".**
* The essays will be judged by an independent panel of judges and the following prizes are given: First Prize: $500, Second Prize: $300 and Third Prize: $200. THESE PRIZES ARE AWARDED BY **MR. V.N. PRAKASH OF JEWELS INDIA.** Additional Prizes/prize money will be added later on.. In addition there will be at least 3 consolation prizes of $100 each. All the participants will receive award certificates.
* Essay shold be original work of the student and should be authenticated by their school offcial with official seal. Only one essay per participant.
* There is an entry fee of $5. Please make checks payable to "TFAS ESSAY COMPETITION 1989" and mail the check & essay to Mr. Sapan Polepalle, TFAS Essay Competition Co-ordinator, 11 Patterson Court, Holmdel, NJ 07733. Phone Number: (201) 264-7422.
* ALL ENTRIES SHOULD BE POSTMARKED BY NOVEMBER 27TH, 1989. PRIZE WINNERS WILL BE ANNOUNCED BY JANUARY 15, 1990 AND PRIZES WILL BE AWARDED AT A SPECIAL FUNCTION IN NEWYORK DURING THE LAST WEEK OF JANUARY.

**We encourage other well-wishers to contribute towards this noble cause for the benefit our children so that we could make the competition more attractive.**

## DISABILITY INCOME INSURANCE

BY DAMA VENKAIAH *

Most of us are aware of Life Insurance and its advantages. While Life Insurance is meant for and benefits the dependents or the insured in his/her old age the Disability Income Insurance is meant for and benefits the insured at any age. Most Professionals think they do not need Disability Insurance. But the writer have come across good number of Disabled Indians whose disability lasted for One year or more and in a few cases permanently.

How much it costs? Most of us insure our Automobiles, Homes and other valubles but neglect to insure the most valuble asset- our earning ability. Is it expensive? Average rates for Non-Cancellable, guaranted-renewable Policy for people at different ages are given below.

Average net yearly premiums for benefits to age 65 and 90 day waiting period for $1000/month benefit

| AGE | PREMIUM |
|---|---|
| 30 | $215 |
| 35 | 266 |
| 40 | 328 |
| 45 | 414 |
| 50 | 500 |
| 55 | 540 |

DEFINITION OF DISABILITY :

Total Disability is defined as the Insured's inability,due to accident or sickness, to perform the principal duties of his occupation.

Paritial Disability is defined as the Insured's inability,due to accident or sickness,to perform one or more of the principal duties - of his occupation or to spend as much time at his occupation as he did before the disability started.

His Occupation is defined as the Insured's occupation at the time he becomes disabled. If the Insured is regularly engaged in more than one occupation, it includes all of his occupations at the time of disability.

$5000 per month (or $60,000 annual) benefit costs around $1640 per year for a 40 year old who pays more than this for automobile insurance. Is the protection of earning ability less valuble than auto?

తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) చిన్న కథల పోటీలో రు. 200 గెలుపొందిన రచన

# ఎవడూ చూడొచ్చాడు!!!

— బులుసు వెంకటేశ్వర్లు

'సౌందర్య ట్రాన్స్‌పోర్ట్స్'లో నేను క్లర్కుగా పనిచేస్తున్నాను! మా సంస్థ దేశంలో మంచి పేరున్న ట్రాన్స్‌పోర్టింగ్ ఏజన్సీల్లో ఒకటి! ఇంచుమించు ప్రతి టౌన్లోనూ దీనికి బ్రాంచీలున్నాయ్!!

ఎప్పుడో పదిహేనేళ్ళ క్రితం ఈ కంపెనీలో ప్రవేశించాను. ప్రైవేట్ కంపెనీ అన్న పేరేకానీ - జీత భత్యాలూ మిగిలిన సదుపాయాలూ మాకు అన్నీ బాగానే అందుతాయ్

మా సంస్థ హెడ్డాఫీస్ హైద్రాబాద్‌లో వుంది! ఎన్నడూ నేను హెడ్డాఫీసుకి వెళ్ళలేదు! ఆ అవసరం కూడా రాలేదు!!

మా అన్నయ్య ఈ మధ్యన హైద్రాబాద్‌లో ఇల్లు కట్టాడు! గృహ ప్రవేశానికి వెళ్ళడానికి నాకు లీవ్ దొరకలేదు అప్పట్లో

నన్ను హైద్రాబాద్ రమ్మని అన్నయ్య పదే పదే ఉత్తరాలు వ్రాస్తూన్నాడు! సరే బయల్దేరాను.

అన్నయ్య ఇల్లు బాగా కట్టాడు. సుమారు లక్షా యాభై వేలదాకా ఖర్చు అయిందట

"రాకరాక హైద్రాబాద్ వచ్చావ్! అన్నీ చూపిస్తాను! రా!" అంటూ రోజూ కొక చోటుకి తీసుకు వెళ్తున్నాడు నన్ను మా అన్నయ్య. జూ... మ్యూజియం... చార్‌మినార్...గోల్కొండ... టాంక్ బండ్ విగ్రహాలు ... ఇలా... వారం రోజులు సరదాగా గడిచిపోయేయ్!

అన్నయ్య, ఒదినా... పిల్లలూ... ఇంకా వుండమని బలవంతం పెడుతున్నా ... లీవ్ అయిపోవచ్చిందని చెప్పి... మర్నాడే ఇంటికి బయుల్దేరాలని నిశ్చయించుకున్నాను

హైద్రాబాద్‌లో శ్రీమతికి రెండు చీరలు కొన్నాను! పిల్లలకి రెడీమేడ్ బట్టలు తీసుకున్నాను!

సూట్‌కేస్ సద్దుకొంటుంటే ఆ కవరు కింద బడింది!! కవర్ని చేత్తో పట్టుకుని సాలోచనగా వుండి పోయాను

ఆఫీస్‌లో ... ఆనాడు... జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది

"బాబూ! హైదరాబాద్ ఎల్తున్నారంట??" అన్నాడు సింహాచలం! సింహాచలం మా ఆఫీస్‌లో అటెండర్ నలభై సంవత్సరాలుగా మా బ్రాంచీలో పనిచేస్తున్నాడు

ఆఫీసులో అందరికీ తల్లో నాలుకలా వుంటాడు!

"అవును! ఏం??" అడిగాను నేను!

"ఏం లేదు బాబూ! రెండు నెల్లో నేను రిటైరై పోతున్నాను! నా ఉద్యోగం మా కుర్రాడికి ఇప్పించమని హెడ్డాఫీసుకి కాయితం ఎట్టుకుని ఏడాదైపోయింది! అక్కణ్ణించి 'ఊ' లేదు! 'ఆ' లేదు తమరోసారి ఆఫీసుకెళ్ళి ఆ యవహారం సూడండి బాబూ మీ పేరు సెప్పుకుని పట్టెడు మెతుకులు తింటాం!" ప్రాధేయపడుతున్నట్లు అన్నాడు సింహాచలం

సింహాచలం దృష్టిలో నేను ఉద్యోగానికి సిఫార్స్ చేసేటంతటి గొప్పవాణ్ణన్న మాట!! నాకు కించిత్ గర్వం కలిగింది!!

కాలు మీద కాలు వేసుకుని - విలాసంగా సిగరెట్ ఊదుతూ చిన్న సైజ్ ఉపన్యాసం అందుకున్నాను!

"సింహాచలం! రోజులు మారిపోయేయోయ్!! ఇది సరకారైతే ఎందరికో ఎన్నో పన్లు చేయించాను ఇప్పుడో హెడ్డాఫీసులో అన్నింటికీ డబ్బు... డబ్బు... రూపాయ్ ఖర్చు పెట్టందే అసలు అక్కడ గేటు ముందు కూడా నించోలేం తెలుసా??..."

సింహాచలం బుద్ధిగా వింటున్నాడు నా మాటల్ని!

"సరే! ప్రయత్నం చేస్తాన్లే నువ్వు మళ్ళీ ఓ కాగితం మీద దరఖాస్తు రాసివ్వు! " అన్నాను చివరిగా!

సాయంత్రం.

దరఖాస్తు రాయించి పట్టుకొచ్చాడు సింహాచలం! ఆ కవర్ నాచేతికిచ్చి, అయిదు వందల రూపాయిలు నా ముందు పెట్టాడు!

"బాబూ! ఈ సొమ్ము కరుసు



'దుర్గయ్యా గుంజలు బాగా లోతుగా పాతించు. పందిరి బలంగా వుండాలి. గాలి వస్తే పడిపోయేటట్లు వుండకూడదు మరి. నీ ఇష్టం'' పనివాళ్ళ పనితనాన్ని పర్యవేక్షిస్తూ హెచ్చరించారు వర్ధనమ్మగారు.

''అలాగే నండమ్మా! పందిరి గట్టిగా వుండేటట్లే వేయిస్తాగా'' భరోసా ఇచ్చాడు దుర్గయ్య.

గుంజలు నాలుగు పాతెయ్యడం, వాటిని కలుపుతూ బొంగులు బిగించి కట్టడం, తాటి ఆకులు ఒకటికి రెండు జోడించి అమర్చటం వెంటవెంటనే జరిగిపోయాయి.

ప్రతి రోజు విష్ణు సహస్ర నామాలు, లలితా సహస్ర నామాలు చదువుకోనిదే తన దైనందిన కార్యక్రమాలు చేపట్టరు వర్ధనమ్మగారు.

ఆధ్యాత్మిక చింతనకే ఎక్కువ సమయం కేటాయించే వర్ధనమ్మగారికి చాలా కాలంగా ఓ చిరు కోరిక మిగిలి పోయింది. తన కోరికను కొడుకు, కోడలికి తెలియజేసింది. ఆమెను సమాధాన పరచటానికి విఫల యత్నం చేసిన ఆ ఇద్దరూ, వర్ధనమ్మగారి మనసు నొప్పించటం ఇష్టంలేక అంగీకరించారు.




ఇద్దరు కుర్రవాళ్ళు పైకి ఎక్కి పైకప్పు పూర్తి చేశారు. ఒక్క అరడజను గడ్డి మోపులు పరచి గాలికి ఎగిరి పోకుండా పురికొసతో బొంగుల్ని కలిపి కట్టేశారు.

అసలే మండు వేసవి. గ్రీష్మ తాపం తట్టుకోవడం ఏ తరం వారి తరం కావడం లేదు. కొత్తగా తయారైన పందిరిలో చల్లగా, హాయిగా వున్నది.

వర్ధనమ్మగారితో సహా పనివాళ్ళందరూ చల్లని పందిరి క్రింద విశ్రాంతి కాసేపు ఊరట చెందారు. నేలమీద పడిన చెత్తా చెదారం ఏరి శుభ్రం చేశారు.

తన కోరిక మేరకు నిర్మింపబడిన పందిరిని చూసుకుని సంబరపడి పోయారు వర్ధనమ్మగారు.

మిగిలిన ఏర్పాట్లు సిద్ధం చేసుకునేందుగ్గాను ఇంటివైపు నడక సాగించారావిడగారు. చిన్న వయసులోనే వైధవ్యం పొందిన వర్ధనమ్మ అనేక పుణ్య స్థలాల్ని దర్శించింది. తరచుగా ఆ వూరి రామాలయంలో జరిగే భజన కార్యక్రమాల్లో పాల్గొనటం, అభిషేకాలు, అర్చనలు, వగైరాలు జరిపించటం, పదరు కార్యక్రమాలకు విరివిగా చందాలు సమర్పించడం వర్ధనమ్మగారి అభిరుచులు.

భారత రామాయణాది గ్రంథాల్ని కూలంకషంగా చదివింది. భగవద్గీతను పారాయణం చేసింది.

వర్ధనమ్మగారి నేతృత్వంలో వెలసింది 'చలివేంద్రం'. పది మందికి మంచి నీటిని, అందులోనూ వేసవికాలంలో అందించటం, తద్వారా పుణ్యాన్ని, మోక్షాన్ని కూడా పొందవచ్చుననే నమ్మకం ఆవిడనందుకు ప్రోత్సహించినై.

ఓ నాలుగు పెద్ద పెద్ద బానలు, ఓ అరడజను గ్లాసులు, రెండు జగ్గులు, వగైరా సామాగ్రినంతా తెప్పించారు. నేల మీద ఇసుక పోసి బానల్ని కుదురుగా అమర్చారు. తను కూర్చోవటానికి ఓ కుర్చీ, ఎండలో అలసిపోయి వచ్చినవారు కూర్చునేందుగ్గాను ఇంటిదగ్గర వున్న ఓ పాత బల్ల తెప్పించి చలివేంద్రంలో వేయించారు వర్ధనమ్మగారు.

ఏర్పాట్లన్నీ పూర్తి అయ్యాయన్న సంతోషం ఆమె వదనంలో స్పష్టంగా కనిపించింది. చలివేంద్రాన్నంతా మరో సారి పరికించి చూసుకుని తృప్తిగా నవ్వుకున్నారామె.

చలివేంద్రంలో తను సమకూర్చిన సదుపాయాల్ని, టి గురించి వర్ధనమ్మగారు వివరంగా చెప్తుంటే వింటూ భోజన కార్యక్రమం మొదలు పెట్టాడు కొడుకు.

తెల్లవారి కుళాయిలు రాగానే మంచి నీటిని చలివేంద్రానికి తరలించే కార్యక్రమం గురించిన ఆలోచనలో మునిగిపోయింది వర్ధనమ్మగారు.

''అన్నట్టు మర్చేపోయాను...'' అంటూ కోడలి దగ్గరగా వచ్చింది వర్ధనమ్మగారు.

''రేపట్నుంచి మన పంపు దగ్గర ఎవ్వర్నీ ఒక్క బిందె కూడా నీళ్ళు పట్టుకు వెళ్ళనీయవద్దు. అన్నీ చలివేంద్రానికే పంపేయాలి.''

''ఇంట్లోకి, చలివేంద్రానికి సరిపోగా ఇంకా బయట వాళ్ళకూ ఎక్కడ సరిపోతయ్?'' అంటూ రాగాలు తీసిన వర్ధనమ్మగారి వైపు అయోమయంగా చూశారు కొడుకు-కోడలు. ●

**తెలుగు కళా సమితి (న్యూ జెర్సీ) చిన్న కథల పోటీలో రు. 200/-లు గెలుచుకున్న రచన**

## ఎవడు చూశాడు — [illegible]

నీ పని మీద హెడ్డాఫీస్‌కి వరసగా నాలుగు జులు తిరగడం అయిపోయిందోయ్! పెట్టండి సాంకపోతే మరో వందో, రెండొందలో కరుసు పెట్టండి!! తన లాంటి చదువుకున్న బాబులే... నీసనైనా సేయించగ్గలు మాకేటి తెల్సు బాబూ తూర్పు పడమరా తెలీ వోళ్ళం ''

నేను ఆ నోట్ల కేసి చూస్తున్నాను!!

మనసులో చిన్న సంఘర్షణ!! తీసుకోనా? వద్దా?

సింహాచలాన్ని మోసం చేయడం తప్పు కాదూ?

డబ్బు మాత్రం చాలా అవసరమే!!

అమ్మయ్య, ఒదినకి కొత్త బట్టలు పట్టుకెళ్ళాలి!! ప్రయాణం ఖర్చులు!! ఇంకా హైదరాబాద్ నుండి వచ్చేటప్పుడు తేవల్సిన వస్తువులు శ్రీమతి కాయితంపై రాసి అట్టే పెట్టింది డబ్బు మాత్రం చాలా అవసరం

అవసరమే గెల్చింది!

డబ్బుతీసి జేబులో వుంచుకున్నాను!! హైదరాబాద్ నుండి వచ్చేక పని అవలేదంటూ డబ్బు సింహాచలానికి ఇచ్చెయ్యొచ్చు అంతే!.

సింహాచలం దండాలు పెడుతూ ఇంటికెళ్ళిపోయాడు!!

హైదరాబాద్ వెళ్ళేక మళ్ళీ ఈ కవరు చూసింది - ఈ క్షణంలోనే సింహాచలం ఇచ్చిన డబ్బుతో శ్రీమతికి రెండు చీరలు తీసుకున్నాను!! ఆ కవర్ని మళ్ళీ పెట్టె అడుగున పడేశాను!.

మర్నాడు తిరుగు ప్రయాణం!

ఆఫీస్‌లో జాయిన్ అయి ... నా సీట్లో కూర్చున్నాను!

సింహాచలం నాకేసి వస్తున్నాడు!

'ఏదికేదో చెప్తాలి!! తప్పదు! అసద్ధంగా అబద్ధం ఆడాల్సివస్తుంది పెద్దలు...'' అనుకున్నాను ''ఆ!! ఏమను చూడొచ్చావు??''

''దండాలు బాబూ! ఎప్పుడొచ్చిరు?''

''ఆ ఆ! రావోయ్! నిన్న వచ్చాను చాలా హై లెవల్లో ప్రయత్నం చెయ్యవలసి వచ్చింది! ... విషయం ఏమిటంటే - అక్కడ మనవాడొకడు వుండడం వల్ల పని అయింది. కాని ... లేపోతే ... అసాధ్యం! ఆ 'దక్షిణ' ఏదో వాడిచేతిలోనే పడేసాను! వాడని గొణిగాడనుకో- ఏదో నా మొహం చూసి ఊరుకున్నాడు! త్వరలో ఆర్డర్స్ వచ్చేస్తాయ్!! ఆ ఏదీ.. ఓ గ్లాస్ మంచినీళ్ళు అందుకో-''

సింహాచలం మంచినీళ్ళు పట్టుకొచ్చి చేతికందించాడు! తాపీగా జేబులోంచి ఓ కవరు తీసి నా కందించాడు. ఇదేదో హెడ్డాఫీసు నుంచి వచ్చింది బాబూ! చూడండి!'' అంటూ

కవరు తెరిచి చదివాను హెడ్డాఫీసు నుంచి ... జి.ఎమ్. సంతకంతో లెటరు

''నీ విన్నపాన్ని పరిశీలించడం జరిగిందని ... నీ కుమారుల్లో ఒకడే బ్రాంచిలో అటెండరుగా నియమించడానికి సంస్థ సమ్మతించిందని ... మరో ఆర్డరు కాపీ ఆఫీసుకు పంపబడుతుందని...''

కవరుపైన స్టాంపు చూశాను పదిహేడో తేదీన హైదరాబాద్‌లో పోస్టు చేయబడింది. అంటే నేను ఇక్కడ బయల్దేరిన రోజే సింహాచలానికి ఆర్డర్ అందింది

సూటిగా సింహాచలం మొహంలోకి చూడ్లేక తలొంచుకున్నాను.

ఉన్న పాటున అక్కణ్ణించి - అదృశ్యమై పోయే శక్తి ఏదన్నా వుంటే బాగుండునన్పించింది ఆ క్షణంలో నాకు

మధ్యాహ్నం ప్రక్క గదిలో నుండి సింహాచలం మాటలు సన్నగా వినబడుతున్నాయ్!

''నేను మామూలు మనిషినే బాబూ బతుకులో నేను కూడా అప్పుడూ అప్పుడూ మోసపోతూనే వున్నాను! కాని బాబూ... తమరు కోపగింపుకోకండి - ఇలా అన్నానని నన్ను మోసగించినోళ్ళు అందరూ సదూకున్నోళ్ళే! అదే సిత్రం ...''

రాత్రి - అయిదు వందల రూపాయలూ జేబులో పెట్టుకుని సింహాచలం ఇంటికి బయల్దేరాను. సింహాచలం నన్ను క్షమిస్తాడు నాకా ధైర్యం వుంది ◆

# Viswam & Associates

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-499-9825
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services "A-Team"* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with a large number of **Fine Insurance Carriers and Investment Brokers** such as *Robert W. Baird Co. Inc.*, (*Member of New York Stock Exchange*).

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Short Pay Life Plan
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan

**INVESTMENT PRODUCTS**

*Stocks, Bonds, Mutual Funds
*Tax Sheltered Limited Partnerships

**RETIREMENT PLANS**

*Keogh Plans
*IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
*Funding Options - Securities and CDs*

**ANNUITIES**

*Fixed & Variable

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# CHAND PALACE

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday

BRING YOUR OWN WINE

## FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices

Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

MasterCard VISA AMERICAN EXPRESS

## 539-7433

79 Washington Street, Morristown
(Route 24 West)

**$6.00 OFF**
ANY DINNER CHECK For 2 Or More People
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
ANY LUNCHEON CHECK ($10.00 And Up)
Excluding Buffet
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
ANY TAKE-OUT ORDER ($10.00 And Up)
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

YOUTH FORUM

## TELUGU JYOTHI'S 20 QUESTIONS

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and answers on one subject. This month's subject is "EARTHQUAKES".
More than a million earthquakes take place around the world each year. The vast majority occur harmlessly beneath the seas. About 3000 reach the earth in a noticable way, but only a fraction of the same, make some damage.
Here are the questions :

1. How do you define earthquake ?
2. How many earthquakes a year actually damage the world ?
3. What is seismology ?
4. How is seismology useful ?
5. What are the limits of seismology ?
6. What are artificial earthquakes and how are they produced ?
7. How does earthquake actually take place ? what are the causes ?
8. What is epicienter and how is it determined ?
9. How do you grade the power/strength of an earthquake ?
10. What is tsumanis ?
11. In 1900s, which is the most violent earthquake that happened ?
12. In recent times, which is the most violent earthquake of India ?
13. Name history's 10 most violent earthquakes.
14. In recent times, which is the most famous/infamous earthquake ?
15. Why are earthquakes common along California and Japan ?
16. What are primary/secondary/tertiary shocks ?
17. What is the speed of shock waves ?
18. Do dams and reserviors cause earthquakes ?
19. Where in the world, earthquakes are least common ?
20. Who discovered seismograph ?

Answers on page no........**36**

---

## గళ్ళ నుడికట్టు –19

బంగారు సరోజిని
EAST HILLS, NY



ఆధారాలు :

అడ్డము

1. కథా ప్రారంభం, స్త్రీ పరంగా
8. సీల
9. శిరస్సుపైన ధరించేది. తారుమారయింది.
10. పలువిధములు
11. మూడు లోకాలు
13. మూరం కొలత
14. గీత చదవడం, ప్రతిరోజూ
15. అడవి
17. కొమ్ము, తారుమారయి తలక్రిందులయిన గొడ్డలి.
18. దురదపుట్టించే గడ్డి
19. – – వృలు ప్రథమా విభక్తి
20. కంఠము
21. మన్మథుడు
23. – – క డబ్బ, మ్యాజిక్
26. హైదరాబాదు దగ్గరివూరు, తెలగాపులగం
27. ఒక వాహనము
28. గరుత్మంతుడు తారుమారయాడు. అక్షర మార్పు కూడా.
29. పెద్ద వర్షము
30. ఇల్లు కట్టువాడు
31. పద్మము
32. కలగాపులగమైన నీళ్ళు నిలువ ఉంచేది.
33. బెంగాలు రాష్ట్రం, – ఇంకొకరకంగా

నిలువు:

1. సంస్కృత నిఘంటువు
2. దీపావళి – రాక్షసరాజు
3. ఒక మృగము - జుత్తులమారి.
4. ఒక లోహము
5. వ్రాసినది
6. చేయి తిరుగబడింది
7. బదరినాథ్ యాత్రలో దాటవలసినది
11. దివారాత్రములు - తారుమారు
12. కలగాపులగమైన అంగడి
15. ఔన ... వ్యతిరేకము
16. వణుకు - కలగాపులగం
21. పెద్దపాము
22. ధంకా
24. శ్రీకంఠుడు వేసినది
25. ఒక హిమాలయ శిఖరము
26. మనుష్యుడు
29. రక్తం పీల్చే ప్రాణి

20 A. తారుమారయిన ప్రకాశించు.

(జవాబులు 37 వ పేజీలో)

---

"అయ్యా, డాక్టరు గారూ! మీరు వచ్చిన పేషెంట్సుం దరినీ 'ఈ వేళ వంటలు ఏమిటి?' అని అడుగుతా రెందుకు?" అని అడిగాడు కొత్తగా చేరిన కాంపౌండరు కుర్రాడు డాక్టర్ శివరామకృష్ణయ్యని.

"అదే వైద్య వృత్తిలో రహస్యం. ఆ పేషెంటు ఎంత గొప్పగా భోజనం చేస్తాడో చూసి, తదనుగుణంగా బిల్లు పంపిస్తూ వుంటాను" చెప్పాడు శివరామకృష్ణయ్య చిరునవ్వుతో.

**   **   **

### ఉత్త-మాభర్త

ప్రపంచంలో ప్రతి పురుషునికీ "ఉత్తమ ఇల్లాలు" లభిస్తుంది. కాని ఏ ఇల్లాలికీ ఉత్తమ భర్త లభించదు.

# సన్నిహిత సంబంధాలు

– విజయయాత్ర

రోజు కొకసారయినా అతని దగ్గర నుంచి ఫోన్ కాల్ వస్తుంది. ఈ వేళ ఇంకా రాలేదు. రోజూ ఈ పాటికి అతని కంఠం ఫోనులో వినిపించేది. ఫోను ఎత్తగానే తను "హై" అనటం, "హలో, ఎలా ఉన్నావు?" అంటూ అతని కంఠం వినిపించటం. రెస్ట్‌లెస్‌గా తిరుగుతోంది. ఏ పని చేద్దామన్నా మనస్సు నిలవటం లేదు. ఫోను రింగవ్వటం దానికోసం అటూ ఇటూ పచార్లు చేస్తోంది. లివింగ్ రూములోంచి డైనింగ్ రూములోకి వెళ్ళి, ఫాయర్‌లోకి వచ్చింది. పైకి మెట్లెక్కి వెళదామా వద్దా అని కాసేపు ఆలోచించి మనసు మార్చుకుని కిచెన్ లోకి వచ్చింది. నీళ్ళు ధారగా పడిపోతున్నాయి కిచెన్ సింకులో. ఇందాక రెండు గ్లాసులు కడిగి ఫాసెట్ కట్టేయ్యడం మరిచిపోయింది. మందమతితనం కాదు. మనస్సు మరోలా ఉంది.

ఫాసెట్ కట్టేసింది. కిటికీలోంచి యార్డులో వాళ్ళాయన కట్టిన బర్డ్‌ఫీడర్‌లో గింజలు ఏరుకు తింటున్న వడ్రంగి పిట్టని చూసింది. అలవాటు ప్రకారం చెట్టు మానుని పట్టుకుని వేలాడినట్టే కేజ్ అంచుని వేలాడుతూ ముక్కుతో లోపలున్న గింజలందుకోవాలని కష్టపడుతోంది. కేజ్ లోకి వచ్చి కూర్చుని తింటే సుఖమని దానికి ఎవరు నేర్పుతారు! చుట్టుపక్క పరిస్థితుల్లో శాశ్వతమైన మార్పులొస్తే తప్ప పుట్టుకతో సహజంగా వచ్చిన అలవాట్లు మారాలని లేదు. తనకీ ఫోన్ కాల్ అలవాటయింది. తన మనస్సుకి అది రోజూ సంతృప్తి ఆనందం కలిగించే సందర్భం. తన మనసు విప్పి మాట్లాడుకోవటానికి అది అవకాశం. జీవితంలో ఇది వరకెన్నడూ ఎవరితోనూ చెప్పుకోలేని భావాలు, ఆవేదనలు, అసంతృప్తులూ, ఆనందాలూ అతనితో పంచుకుంటోంది. అప్పుడే ఏడాదిన్నర నుంచి జరుగుతోంది. తను ఏమి చెయ్యదలుచుకున్నా ముందుగా అతనికి చెబుతుంది. తను వ్రాసిన ప్రతి పద్యం అతనికి వినిపిస్తుంది. అతనితో రోజూ మాట్లాడుతున్నట్టు మరెవ్వరికీ తెలియదు – వాళ్ళాయన కుమార్‌కి అసలు ఏమీ తెలియదు.

ఇంకాసేపటికి పిల్లలు వస్తారు స్కూలు నుంచి. బస్సు దిగగానే పరుగెత్తుకుంటూ వస్తాడు కిషోర్, "కెన్ ఐ హేవ్ సంథింగ్ టు ఈట్?" అంటూ. ఫస్ట్ గ్రేడ్‌లో ఉన్నాడు. సురేఖ నెమ్మదిగా ఏమిటో ఆలోచించుకుంటూ పుస్తకాల సంచీ మోసుకుంటూ వస్తుంది. ఎంతో నెమ్మదిగా మాట్లాడుతుంది. కిషోర్ గోలగోల చేసి తన్ని బాధ పెట్టినప్పుడు మాత్రమే గట్టిగా అరుస్తూ మాట్లాడుతుంది. వాళ్ళిద్దరికీ ఫ్రిజ్‌లోంచి ఏమయినా తీసి రెడీగా పెడితే వాళ్ళు కాస్త శాంతంగా ఉంటారు. ఒక గంటసేపు వాళ్ళు టివి దగ్గర స్థిరపడినా రాత్రి పడుక్కునే ఎనిమిది వరకు వాళ్ళతోటే సరిపోతుంది. ఆఫీసు నుంచి వస్తూ దారిలో ఆగి కొనుక్కొచ్చిన మొక్కజొన్న కండెలు ఫ్రీజరులోంచి తీసి మైక్రోవేవ్‌లో పెట్టింది.

నిన్న రాత్రి వాళ్ళాయన పట్టుకొచ్చిన మెడికల్ జర్నల్లో ఒక ఆర్టికల్ చదవాలని డెన్‌లోకి వచ్చింది. కాఫీ టేబుల్ మీద ఉండాలి, దాని మీద లేదు జర్నల్. టివి స్టాండులోనూ బుక్‌షెల్ఫులోనూ ఎక్కడా జాడైనా కనపడలేదు. కుమార్ ఆ ఆర్టికల్ తప్పకుండా చదవమని పదేపదే చెప్పాడు. ఏ పేపర్లలో ఉందో జర్నల్ తెరిచి చూపించాడు కూడా. 'వర్కింగ్ వైవ్స్ డబుల్ షిఫ్ట్' అని ఒక డాక్టరు వ్రాసిన ఆర్టికల్. పొద్దున్న కాఫీ తాగుతూ చదువుకోవచ్చునని పడుకోబోయే ముందు తీసికెళ్ళి కాఫీ టేబుల్ మీద ఎదురుగుండా కనిపించేటట్టు పెట్టుకుంది. తను చదివేదాకా కుమార్ పట్టుకుపోయాడేమో. మనస్సులో ఏదో చికాకు ప్రారంభమయింది.

కుమార్ చెప్పిన ప్రతి పనీ కాదనకుండా చేస్తుంది. నాలుగు రోజుల క్రితం మాల్‌కి వెళ్ళి అతనికి కావలసిన సాక్సు, అండర్‌వేర్లు, రెండు వైట్ షర్ట్లు కొనుక్కొచ్చింది. అతను ఆరు నెలల నుంచి [illegible] గారికేంది. ఈ మధ్యలో చాలాసార్లు గుర్తు చేశాడు కూడా. స్కూళ్ళు తెరుస్తారని పిల్లలకి కొత్త బట్టలు కొనటానికి వెళ్ళినప్పుడు కుమార్‌కి కూడా కొనుక్కొచ్చింది.

ఫోను రింగయింది. గబగబా వెళ్ళి రిసీవరెత్తింది రెండవ రింగు పూర్తి కాకముందే.

"రాధా, కిడ్స్ వచ్చారా?" చాలా నెమ్మదిగా నవ్వు ముఖం పెట్టి మాట్లాడిన మాటల్లా వినిపించాయి కుమార్ మాటలు.

"ఇంకా లేదు"

"వాళ్ళని రాగానే ఐస్‌క్రీమ్ షాపుకి తీసికెడదామనుకున్నాను ఈవేళ. నువ్వేం చేస్తున్నావు?"

"రాత్రి శ్యామల వస్తానంది. వచ్చే ఆదివారం పిక్నిక్‌కి ప్లాను చెయ్యాలి కదా".

"అయితే నేనే కాసేపు తీసికెళ్ళి వచ్చేస్తానులే. వాళ్ళిద్దరికీ తొందరగా భోజనం అయ్యేటట్లు చూడు?"

"మీరెన్నింటికి వస్తారు?"

"ఇదిగో ఇంకా రౌండ్స్ పూర్తి చెయ్యాలి. వచ్చేస్తాను ఆరున్నర ఏడు ఆ ప్రాంతానికి."

"సరే" అంటూ ఫోను పెట్టేసింది.

ఒకసారి గరాజ్ గుమ్మం దగ్గరకెళ్ళి చూసింది. పిల్లల జాడ కనిపించలేదు. గడియారం కేసి చూసింది. ఇంకా నాలుగు నిముషాలుంది స్కూలు బస్సు వచ్చే వేళకి.

ఫోను రింగయింది మళ్ళా. దగ్గరలోనే కిచెన్ గోడ మీద ఉన్న రిసీవరు ఎత్తింది. శ్యామల గొంతుక పెద్దదిగా వినిపించింది. తను ఈ సాయంత్రం రాలేనని, ఇంకో పని అడ్డం వచ్చిందని, పిక్నిక్ గురించి మాట్లాడటానికి రేపు వస్తానని చెప్పటానికి ఫోన్ చేసింది. ఆ కాస్త సమాచారం అందచెయ్యటానికి గుక్క తిప్పుకోకుండా మూడు నిముషాలు మాట్లాడింది. అన్నిటికీ రాధ 'ఓకే!' అంటూ సమాధానం చెప్పింది. తనే చివరకి కాన్వర్సేషను కట్ చేసి ఫోను పెట్టేసింది.

× × × × × × × ×

పెళ్ళయిన కొత్త రోజుల్లో తనూ, కుమార్ ఎన్నో విషయాల గురించి ఎడతెగకుండా మాట్లాడుకుంటూ ఉండేవారు. అవి అమెరికా వచ్చిన కొత్త రోజులు. ఏ సినిమా చూసి వచ్చినా ఏ ప్రోగ్రాముకి వెళ్ళి వచ్చినా ప్రపంచ సమస్యల గురించో, మనుష్యుల తత్త్వాల గురించో తెగ డిస్కస్ చేసుకునే వారు. దానికి తోడు కుమార్‌కి చాలామంది స్నేహితులు.

ఎవరో ఒకరు పిలిచి వస్తూ ఉండేవారు. వాళ్ళందరని ఎంటర్టైన్ చెయ్యటం, సరదాగా రాత్రి రెండు మూడు అయ్యేదాకా వీకెండ్స్‌లో కబుర్లు చెప్పుకోవటం అలవాటయింది. కాని పిల్లలు వచ్చాక టైము లేక పోవటమే కాక ఎవరి సంసారంలో వారు మునిగిపోయి ఉండటం వల్ల

ఇతర్లతో ఇంటిరాకపోకలు తగ్గింది. రెండేళ్ళక్రితం రామం తమ జీవితంలో ప్రవేశించిన తర్వాత మరోపెద్దమార్పు వచ్చింది. కుమార్‌కి రామానికి మధ్య ఏర్పడ్డ స్నేహం ఎలా నిర్వచించాలో కష్టం. అనేక విషయాల్లో వాళ్ళిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకుని కలిసి పని చెయ్యటం అలవాటయిపోయింది. తను మొదట్లో వారిద్దరి సంభాషణల్లో దూరకుండా కొంచంకొంచం దూరంగా ఉన్నా, త్వరలో తనమనస్సులో అతన్నిగురించి ఎంతో గౌరవం సహృదయత ఏర్పడింది. అతని మంచితనం, పరోపకార బుద్ధే కాక అతనికి తెలుసున్న విషయాలు, కలిసికట్టుతనం, కార్యదీక్షత – ఇవన్నీ ఆమెను ఆకట్టుకొన్నాయి. అతన్ని మెచ్చుకుంటూ మాట్లాడటం అతన్నిగురించి అందరికీ చెప్పటం అలవాటయిపోయింది. అతనొకసారి అమెరికన్ సొసైటీ జర్నలులో పబ్లిష్ చేసిన ఇంగ్లీషు పద్యం స్నేహితులందరికీ తనే చదివి వినిపించింది.

× × × × ×

రామం వచ్చి రెండేళ్ళయింది. కమలని పెళ్ళిచేసుకున్న నెల్లాళ్ళకే బయలుదేరి ఇండియాలో జాబువదలి గ్రాడ్యుయేటు స్టడీస్‌కి వచ్చాడు. అసిస్టెంటుషిప్పు వున్నా, తను సపోర్టు చెయ్యగలనని డిపార్టుమెంటు ఛెయిర్మను వ్రాసి ఇచ్చినా, కమలకి అప్పుడే రెండుసార్లు వీసా రిజెక్టు చేశారు.

వచ్చిన రెండు నెలలకే రామం కుమార్‌ని కలుసుకున్నాడు. యూనివర్సిటీలో కల్చరల్ ప్రోగ్రాం జరుగుతూంటే. వాళ్ళిద్దరికీ స్నేహం వెంటనే ప్రారంభమయింది. రోజులు గడచినకొద్దీ కుమార్ కుటుంబంతో పరిచయమెక్కువవటమే కాదు దగ్గర బంధువులాగ అయిపోయాడు.

కుమార్ ఒకరోజున ఇంకా నలుగురైదుగురు కుటుంబాల్ని భోజనానికి పిలుస్తూ రామాన్ని కూడా పిలిచి అందరికీ పరిచయం చేశాడు. అందరితో హుషారుగా తన మామూలు ధోరణిలో మాట్లాడుతూ ప్రక్కనున్న ఒకాయనతో ఆరోజు తన పుట్టినరోజని అనుకోకుండా ఇలా పార్టీ జరగటం తనకెంతో బాగుందని అన్నాడు. భోజనాలన్నీ అయిపోయాక కుమార్ అందర్నీ ఒకసారి లివింగ్ రూమ్‌లోకి రమ్మని పిలిచాడు. విశేషం ఏమిటా అని ప్రశ్నార్థకంగా ఒకరి ముఖాలొకరు చూసుకుంటూ అందరూ లివింగ్ రూములోకి చేరారు.

'టేబిల్ మీద ఒక బర్త్‌డే కేక్, ఒక చిన్న వెలుగుతున్న కేండిల్ ఉన్నాయి. రాధ హమ్మింగు ఇస్తుంటే కుమార్ చిన్న చిరునవ్వులతో 'రామానికి ఈరోజు పుట్టినరోజు' 'మనందరం కేక్ తినాలి' అన్నాడు చమత్కారంగా. రామానికి ఆశ్చర్యం వేసింది. తన పుట్టిన రోజు సంగతి వాళ్ళకి ఎలా తెలిసిందా అని. ఆరునెలలయిపోయాక తెలిసింది రాధకి తనతో ఫోనులో ఆప్యాయంగా మాట్లాడటం అలవాటయ్యాక. రామం నారాయణశాస్త్రిగారితో తన పుట్టిన రోజు గురించి గట్టిగా చెబుతూంటే విని, వెంటనే కుమార్‌ని గ్రోసరీస్టోరుకి పంపించి కేక్ వగైరా తెప్పించి ఆహంగామా అంతా తనే చేసానని రాధ చెప్పింది.

ఇండియానుంచి కమల తన ఫోటోలు తరచుగా పంపిస్తుంది రామానికి. అవి రాగానే ఏదోసాకు మీదవచ్చి కుమార్‌కి, రాధకి చూపిస్తాడు. కమలదగ్గరనుంచి ఉత్తరం వచ్చినప్పుడల్లా రాధతో ఫోనులో ఆవిషయం చెప్పి కమల వ్రాసిన కొన్నిమాటలు చదివి వినిపించేవాడు. తన జీవిత విశేషాలెన్నో, ఇంకా కమలకి కూడా ఇంతవరకూ చెప్పనివి, రాధతో ఫోనులో చెప్పేవాడు. తన మనస్సునంత విపులంగా ఇంతవరకు ఎవరితోనూ పంచుకోలేదు. తన భావప్రపంచాన్ని ఇలా మరొకరితో పంచుకోగలుగుతానని అతను ఎప్పుడూ కలగనలేదు. ఇండియాలో ఒకరిద్దరు ప్రాణస్నేహితులులాంటి వాళ్ళున్నా వాళ్ళతోకూడా ఎప్పుడూ తన ఆలోచనలని ఇంత పరిపూర్ణంగా పంచుకోలేదు.

× × × × ×

రామానికి తనకీ మధ్య ఏర్పడ్డ ఈ సంబంధాన్ని ఎలా నిర్వచించాలా అని రాధ అనేకసార్లు ఆలోచించింది. ఇంత గాఢమయిన సన్నిహిత సంబంధం కుమార్‌తో కాకుండా మరొకరితో ఏర్పడుతుందని ఎప్పుడూ కలగనలేదు. కుమార్ మీద తనకున్న ప్రేమగాని, గౌరవంగాని ఏమాత్రం చెక్కుచెదరలేదు. తన జీవితంలో తన భర్తకున్న ఉన్నతస్థానంలో ఏ మార్పు రాలేదు. రామంతో ఏర్పడ్డ స్నేహం వల్ల తనవ్యక్తిగత అభిప్రాయాలలో ఎంతో స్పష్టత, తన మనస్సుకి నిశ్చలత ఎంతో పెరిగాయని చెప్పాలి. తనలో దాగి ఉన్న రహస్యాలు అనుమానం లేకుండా రామానికి చెప్పటానికి తనకి ఎలా ధైర్యం వచ్చిందో తెలియదు. అతని మీద తనకున్న అభిమానం, గౌరవం, మెప్పుదల కాదు దానికి కారణం, అతనిమీద తనకున్న నమ్మకం దానికి పునాది. ఈ నమ్మకం ఎలా కలిగిందో తెలియదు. ఈ స్నేహానికి మామూలు స్నేహపరిచయాలకి ఉన్న తేడా ఎవరు నిర్వచించగలరు!

× × × ×

రామం ఫోను కాల్ కొంచం విసుగు కలిగించినా సర్దుకుని రిఫ్రిజిరేటరు తెరిచి రెండుగ్లాసుల్లో పాలుపోసి టేబులు మీద పెట్టింది. కిషోర్, సురేఖ పరుగెత్తుకుంటూ వచ్చారు. రాగానే రిఫ్రిజిరేటరు తెరిచి నిన్నరాత్రి దాచుకున్న చాకలేట్ ఐస్‌క్రీమ్ బార్ తీసి తినటం మొదలెట్టాడు కిషోర్.

మళ్ళీ ఫోను రింగయింది. ఒక్క దూకు దూకి ఫోనెత్తాడు కిషోర్. రెండుసార్లు 'హలో! హలో!' అన్నాడు. ఎవరూ పలకకపోతే ఫోను పెట్టేశాడు.

పిల్లలకి కావలసినవన్నీ ఇచ్చి, వాళ్ళు టీవీ దగ్గర స్థిరపడ్డాక తను ఫోను చేసింది.

అవతలనుంచి 'హై, రాధ ఎలా ఉన్నావు!' అన్నాడు రామం. 'బాగానే ఉన్నానండి' అంది సన్నని గొంతుకతో రాధ.

"ఇందాక పిలిచాను కాని మా కొలీగ్ ఒకాయన ఏదో కావాలంటూ వస్తే ఫోను పెట్టేశాను"

"ఏమిటి సంగతులు?"

"మా మామగారి దగ్గరనుంచి కేబులు వచ్చింది. కమలకి వీసా వచ్చింది. లుఫ్తాంసాలో ఫ్రాంక్‌ఫర్టు మీదుగా వస్తుంది ఎల్లుండి సాయంత్రానికి. ఎయిర్‌పోర్టుకి మీరు కుమార్, కిషోర్, సురేఖ వస్తే బాగుంటుంది. ఏమంటారు?"

"తప్పకుండా. శనివారమే కదా. కుమార్‌తో చెబుతా. కంగ్రాచులేషన్స్ రామం. ఐ యామ్ వెరి వెరి హేపీ ఫర్యూ".

"థాంక్యూ" అన్నాడు రామం. తనకి తెలుసు తన ఆనందాన్ని అందరికంటె ముందు పంచుకోవాలనికి రాధకంటె మరొకరికి అర్హత లేదని.

ఫోను పెట్టేసింది. వెంటనే కుమార్‌ని పిలిచి చెప్పింది, కమల వస్తున్న సంగతి. సురేఖ, కిషోర్లు గోల గోల చేస్తున్నారు. మాటలు వినిపించటంలేదు సరిగ్గా. కుమార్ ఏదో అన్నాడు. "మహాగోల, ఖంగారుగా ఉంది ఇక్కడ. తర్వాత మాట్లాడదాం" అంటూ ఫోను పెట్టేసింది.

—

ఎన్నో సంవత్సరాల
అనుభవంతో

I A T A

With Best Compliments From

"For a fare deal ........" dial
"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..........................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**
307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
*Mr.VIVIAN*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

---

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) చిన్న కథల పోటీలో రు. 200 గెలుచుకున్న రచన

# మనీ - మనిషి - మనసు

-ఎల్. ఉమాజీ

"అమ్మా! బొగ్గులారీ వచ్చింది."

అన్న పని మనిషి కేకతో బయటకు వచ్చాను. ఆ కేక విన్న పిన్ని వంటింట్లోంచి తడిచేయి కొంగుకు తుడుచుకొంటూ ఇవతలకొచ్చింది. ఆమె మొహం వెయ్యి వోల్టుల బల్బులా వెలిగిపోతోంది. "ఎక్కడే లారీ" అంటూ పని మనిషి నడిగింది పిన్ని.

"అదుగోనమ్మా, ఇంజనీరమ్మ ఇంటిముందుంది" అని సమాధాన మిచ్చింది. దాని ఉద్దేశ్యంలో ఇంజనీరు భార్య ఇంజనీరమ్మ, డాక్టరు భార్య డాక్టరమ్మ, మేనేజరు భార్య మేనేజరమ్మ-అలా-

నేను కుతూహలం ఆపుకోలేక గేటు వద్దకు వెళ్ళి గమనిస్తున్నాను. లారీలో బొగ్గెక్కడా కనబడలేదు. లారీ డ్రైవర్, మరొకతను దిగి ఆ ఇంటి యజమానురాలితో ఏదో మాట్లాడుతున్నారు. నలుగురు కూలివాళ్ళు ఖాళీ తట్టలతో, నెత్తి మీద గుడ్డ చుట్టలతో నిలుచొని వున్నారు.

ఆ సమయంలో ఇళ్ళలో మొగవాళ్ళెవరూ వుండరు. విధినిర్వహణకై వారి వారి ఆఫీసుల కెళ్ళి వుంటారు.

అదొక రాక్షసి బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీ వున్న కాలరీ ఏరియా. మా బాబాయ్ ఆ కంపెనీలోనే అండర్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. నేను మా కాలేజీకి సెలవలిస్తే చుట్టపు చూపుగా పిన్ని దగ్గరకు వచ్చాను. ఈ వ్యవహారం చాలా వింతగా వుంది నాకు.

ఆ లారీ ఆగిన ఇల్లు మా ఇంటి ఎదురు లైనులో వుండడం చేత స్పష్టంగా కనబడుతోంది. డ్రైవర్‌తో వున్నతను ఆ ఇంటావిడతో ఏదో మాట్లాడి జేబులో నుండి డబ్బు కట్ట బయటకు తీసి కొంత డబ్బు ఆమె చేతిలో పెట్టాడు. ఇంక తట్టలు పట్టుకొని నుంచున్నవాళ్ళలో చలనం మొదలైంది. వారు లోనికి వెళ్ళి బొగ్గు నింపిన తట్టలను తెచ్చి లారీలో గుమ్మరిస్తున్నారు. ఆ ఇంటి నుండి ముందుకు కదిలింది లారీ. మరొక ఇంట్లోనూ ఇదే తంతు. అలా లారీ గర్భిణీ స్త్రీలా బొగ్గు నింపుకొని భారంగా మా ఇంటిదాకా వచ్చింది. డ్రైవర్ ప్రక్కనున్నతను మా పిన్నిని చూసి పలకరింపుగా నవ్వి నమస్కరించాడు. "ఈ నెల లేటుగా వచ్చారేం?" ప్రశ్నిస్తోంది పిన్ని. అతనేదో చెప్తున్నాడు. జేబులో నుండి డబ్బు కట్టను తీసి ఓ



నాలుగొందలు పిన్ని చేతిలో పెట్టాడు. పిన్ని లెక్క చూసుకుంటూ "అందరికీ ఒకే రేటా?" అంది.

"హన్నన్నా! అంత అవమానం కలగ చేస్తనా అమ్మగారూ! పెద్ద దొరోళ్ళకి పెద్ద మొత్తాలు, చిన్న దొరోళ్ళకి చిన్న మొత్తాలు-ఆళ్ళాళ్ళ కాటగిరీని బట్టి ముట్ట చెప్తనా!" అంటూ చెప్పుకుపోతున్నాడు. "సరే, కానీ - " అంటూ పిన్ని లోపలకొచ్చింది. పిన్నితో పాటు నేనూ-

"ఏంటి పిన్నీ! ఈ లారీ-బొగ్గు వ్యవహారం నాకేం అంతు బట్టకుండా వుంది సుమా!" అన్నాను క్వశ్చన్ మార్కు మొహంతో.

"ఇందులో అంతుబట్టని దేముందే పిచ్చి మొహమా? మనం బొగ్గుగనిలో ఉద్యోగం చేస్తున్నాం కాబట్టి వాళ్ళు వాడుకోవడానికి నెల నెలా కొంత బొగ్గు నిస్తున్నారు. ఇతరత్రా వనరులున్నాయి కాబట్టి, మనం ఆ బొగ్గును ఇష్టమొచ్చిన రేటుకు అమ్ముకొంటున్నాము. ఇందులో తప్పేం వుంది?" అంది పిన్ని. ఆవిడ వితండవాదం ఎదుర్కొని నిలబడలేనని తెలుసు- అందుకే కిమ్మనకుండా ఊరుకున్నాను.

కానీ, ఆలోచనలు నన్నొదల్లేదు. నేను వచ్చిన దగ్గర నుండి గమనిస్తున్నాను. మీటరు లేని ఫ్రీ కరెంటును వాళ్ళు వాడుకొనే తీరు చూస్తే "ఇంత విచ్చలవిడితనమా?" అనిపిస్తుంది. ఆన్ చేసిన లైట్లు గానీ, ఫ్యాన్లుగానీ ఆపే ప్రయత్నమే చేయరు. ఎవరూ లేని గదుల్లో ఫ్యాన్లు తిరుగుతూంటే, పట్ట పగలు గదుల్లో లైట్లు వెలుగుతూంటే - అలవాటైన నేను స్విచ్ ఆఫ్ చేస్తుంటే పిన్ని నవ్వే నవ్వు నా మనసును కలుక్కుమనిపిస్తుంది. కరంట్ హీటర్ మీద వంట పూర్తిచేస్తుంది పిన్ని. అలంకార ప్రాయంగా గ్యాస్ సిలెండరు స్టవ్ ఒక ప్రక్కకు ఒదిగి వుంటాయి. ఓవర్ హెడ్ టాంక్‌లో నాటరు ప్రతి రోజు ఓవర్ ఫ్లో అవుతూనే వుంటుంది. వాటర్ మాన్ వాల్వు కట్టేదాకా నీళ్ళు పొంగి పోతూనే వుండాలి-

ఇతరత్రా వున్న గవర్నమెంట్ కరెంట్ కోత విధానం వల్ల ప్రజల, పరిశ్రమల ఇక్కట్లు తలుచుకొంటుంటే, అతివృష్టి అనావృష్టి అంటే ఇదేనేమో అనిపిస్తుంది.

భోజనాల వద్ద తాను సాధించిన నాలుగొందల గూర్చి గొప్పగా చెప్తోంది పిన్ని, బాబాయ్‌తో. ప్రక్కవాళ్ళకంటే ఏభై రూపాయిలు అదనంగా ఏ విధంగా సంపాదించిందో, తన భర్త స్టేటస్ ఏ విధంగా నిలబెట్టిందో వర్ణిస్తోంది. భర్తకు నాలుగు వేల సంపాదనున్నా తాను పొందిన అక్రమ సంపాదనను చూసి మురుస్తోంది. అందుకేనేమో 'అసలు కంటే వడ్డీ ముద్దు' అంటారు.

ఆమె వాగ్ధాటిని ఆపే ప్రయత్నంలో "ఈ వ్యవహారం పేపరు కెక్కింది చూశావా? అందుకే బొగ్గు ఇవ్వటం నిలుపుచేసి, వంటొండుకోడానికి నెలకొక ఫ్రీ సిలెండర్ మొహాన కొట్టే ఆలోచనలో వుంది యాజమాన్యం. ఇకనైనా ఈ బొగ్గు గోల ఆపు-" అన్నాడు బాబాయ్.

చిన్నబుచ్చుకొన్న పిన్ని, నాలుగొందల నుండి అరవై ఆరు రూపాయిల వరకు ఒకేసారి పడిపోయిన నెల నెలా సిలెండరును ఏ రేటుకు అమ్మాలా! అన్న ఆలోచనలో మునిగిపోయింది- "బండ మీద రూపాయి పుట్టించడం అంటే ఇదే గాబోలు" అనుకున్నాను నేను.

# Mukkavilli & Company, P.C.

## Certified Public Accountants

- Audits, Reviews & Compilations
- Financial Planning
- Tax Planning
- Minimizing Personal and Business Taxes
- Tax Return Preparation for Individuals, Partnerships and Corporations
- Computerized Accounting Services
- Small and Emerging Business Services

143-02 Laburnum Avenue
Flushing, New York 11355
(718) 358-4361

# CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

## VIRANI JEWELER'S

WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS

24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS

*All our products are fully guaranteed!*

548-4111

## Jesal Sari

LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS

548-4110

## EDISON APPLIANCES

House of 110/220 Volt Appliances
Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM & Vice Versa
Special:$18.99 per Tape.

494-8040

**DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287** Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

# ఆటబొమ్మలు

తెలుగు కథా వేదిక
(న్యూజెర్సీ)
చిన్న కథల పోటీలో
రు. 150
గెలుపొందిన
రచన

"అమ్మా...!"

"ఊ!... ఊ!..."

"అబ్బబ్బబ్బా... మళ్ళీ ఏం చేశావురా వెధవా! సెలవులిచ్చి మూడురోజులన్నా కాలేదు కానీ మీ గోలతో మూడు యుగాలైనట్టుందిరా బాబూ! మాటి మాటికీ మీరిలా తన్నుకు ఛస్తుంటే మీ సెలవులయ్యేటప్పటికి నాకు పిచ్చెక్కిపోవడం మాత్రం ఖాయం!" అంటూ ఉతుకుతున్న బట్టలు వదిలి పిల్లలున్న గదిలోకి వచ్చింది శాంతి.

గదంతా చిందరవందరగా విసిరేసిన ఆటబొమ్మల మధ్య ఏడుస్తూ కూర్చుని వున్న 'చిన్ని' ఏడుపుని, బొమ్మబూరతో అనుకరిస్తూ గంతులేస్తున్నాడు 'బాబీ'.

తల్లిని చూడగానే "అన్నయ్య నా బొమ్మ జుట్టంతా చింపిరి చింపిరిగా పీకేశాడమ్మా" అంటూ రాగాన్ని మరింత పెంచింది చిన్ని.

'ఆ బొమ్మతో ఎంతసేపూ నువ్వే ఆడుకుంటావు కానీ నాకొక్కసారికూడా ఇవ్వకపోతే మరేం చేస్తానేంటి?' అన్నట్టు కొరకొరా చూస్తున్న బాబీని మందలింపుగా ఓ చూపు చూసి, "పోనీలేమ్మా! నీ బొమ్మకు నేను చక్కగా తలదువ్వి రబ్బరుబాండు పెడతానుగా" అని బుజ్జగిస్తూ కూతురి ప్రక్కన కూర్చుంది శాంతి.

ఇంక అక్కడ తన ఆట పూర్తయినట్టుగా తాతగారి గదిలో దూరాడు బాబీ.

బుజ్జగింపుతో కూతుర్ని నిద్రపుచ్చి బొమ్మలన్నీ సర్దుతున్న శాంతి "గంట నుంచీ ఆ మూలన చేరి ఏమి పగబెడుతున్నావురా భడవా!" అని వినిపించిన మామ గారి అరుపుతో మామగారి గదివైపు నడిచింది.

తల్లి రాకను గమనించిన బాబీ గాభరా పడుతూ చేతిలో కళ్ళజోడుని తాతగారి మీదకు గిరాటేసి మంచం కిందికి దూరిపోయాడు.

ఆ విసురులో క్రిందపడిన కళ్ళజోడు అద్దాలు కాస్తా పగిలిపోయాయి.

"అయ్యయ్యో...! బంగారం లాంటి కళ్ళజోడుని బద్దలుగొట్టేశావు గదరా బాబూ!" అంటూ పగిలిన కళ్ళజోడుని చేతిలోకి తీసుకున్నారు తాతగారు.

ఒక వైపు బట్టలూ, మరోవైపు వంటా ఎదురు చూస్తుండడంతో బాబీని బయటికి లాగి దండించే పని మామగారికి వదిలి ఇంటి పనిలో జొరబడిపోయింది శాంతి.

వేలెడు లేడు వెధవ ప్రాణాలు తోడేస్తున్నాడు. ఒక్క వస్తువూ పెట్టిన చోట వుండనివ్వడుకదా! ఇటు సర్దుతుంటే అటు చిందరవందర చేసి పారేస్తుంటాడు.

నిన్నటికి నిన్న... ఇల్లు-ఇల్లంటూ సోఫాలోని కుషన్లన్నీ గది మూల బొమ్మరిల్లులా పెట్టి, ఆడుతూ- ఆడుతూ బ్లేడుతో కోసి పారేశాడు. ఇలాంటి అల్లరి పనుల్ని తెలియని పిల్ల చేష్టలుగా ఇంకా నెలరోజులు భరించాలని తల్చుకుంటేనే గుండె లయతప్పుతున్నది శాంతికి.

ఏమిటో! ఏడేళ్ళు కూడా నిండని వాడి ప్రాణానికి ఇంగ్లీషు చదువులంటూ- మొన్నటిదాకా పరీక్షల పేరుతో కాలు కదపనీకుండా కూర్చోబెట్టి చదివించాము కదా! 'పిచ్చి వెధవ' ఏదో నాలుగురోజులు వాడిష్టమొచ్చినట్టు వాడిని ఆడుకోనిస్తే మునిగిపోయేదేముందిలే అని తను అనుకుంటూ వుంటే వీడు మూడురోజులకే తన ఓపిక సగం లాగిపారేశాడు.

అప్పటికీ... వాడికి సరైన దెబ్బలు పడకనే ఇలా పేట్రేగిపోతున్నాడంటూ మామగారు కోపం చేసినప్పుడల్లా బెల్టుతో దెబ్బలు తింటూనే వుంటాడు. అయినా ఆ క్షణం చల్లబడతాడు, మరుక్షణం మామూలైపోతాడు.

వాడు అల్లరిపన్లు చెయ్యకుండా బుద్ధిగా కూర్చోవాలంటే కథలు చెప్పాలి. కానీ రోజంతా కథలు చెప్తూ కూర్చోవడం తనకెలా కుదురుతుంది. కుదిరినా... ఆటా పాటా లేకుండా సెలవుల్లో కూడా వాడి కాళ్ళూ-చేతులూ కట్టేసి ఎంతసేపని వాడి చిన్ని బుర్రను పుస్తకాల ముందు కూర్చోబెట్టగలదు తను.

'పోనీ తనతోపాటే వాడినీ ఆ పనీ ఈ పనీ చెయ్యమని ప్రోత్సాహపరిస్తే...!' అలా అలా సాగుతున్న ఆలోచనలతోనే పని ముగించిన శాంతి మామగారికి భోజనం వడ్డించి, అప్పుడే నిద్రలేచిన మున్నికీ (చిన్ని), అలిగి మూల కూర్చున్న బాబీకీ అలకతీరేలా కథలు చెప్తూ అన్నం తినిపించింది.

కథలతో అలకంతా మర్చిపోయిన బాబీ-నిద్ర తీరిన చిన్నీ మళ్ళా ఇల్లంతా పరుగులు పెడుతూ దాగుడు మూతలాట మొదలెట్టారు.

ఆగ 8, 19[illegible]





# బంగారు బాల్యం

-మథెన గంగాధర రావు

నెత్తిమీద పిడుగుల వర్షం!

కాదు. మరోసారి హీరోషిమాపై బాంబుల వర్షం కురిసినట్టయింది. చాలా సేపటి వరకూ సూరిశాస్త్రి ఆ షాక్ నుండి తేరుకోలేక పోయాడు. అలా ఆలోచిస్తూనే వుండి పోయాడు.

యూనివర్శిటీ ఫస్ట్‌లోనేగాక మేథ్స్, సైన్స్‌లలో స్టేట్ ఫస్ట్ సంపాదించిన మెరిట్ స్టూడెంట్ తన జ్యేష్ఠపుత్రుడు. విదేశీ ఫెలోషిప్‌లతో వెళ్ళడానికి తన స్థాయి ఐ.ఎ.ఎస్. కావడం కూడా కల్సివచ్చి పనులు చకచకా జరిగిపోతూంటే...

ఇప్పుడేం జరిగిందని
ఇలా ఈ దేశంలో
ఎప్పుడయినా
ఎవరి విషయంలోనైనా జరిగిందా?...
లేదు... లేదు

మరి తనకే ఎందుకిలా జరిగింది. పదే పదే మననం చేసుకోలేక ప్రశ్నించాడు కొడుకుని.

"ఎందుకు ఇక చదవనంటున్నావ్" అన్నాడు అతి కష్టంగా.

"ఏమో... ఇక చదవబుద్ధి కావడం లేదు" నిర్లిప్తంగా వచ్చింది జవాబు.

"అలాగా... పోనీ ఇక ఏదో ఒక ఉద్యోగంలో ప్రవేశించాలని వుందా? అదెంత పని. నా పలుకుబడీ వుంది. నీ మెరిటూ వుంది. అదేం కష్టం కాదు. ఆ వెనుకే పెళ్ళి చేసుకొందువుగాని" అన్నాడు సూరిశాస్త్రి.

"పోనీ ఎవర్నయినా ప్రేమిస్తే చెప్పు నాకేం అభ్యంతరం లేదు. కుల మతాల్తో నాకు పనిలేదని నీకు తెల్సుగా"

"నో...నో... డాడీ... అదేం కాదు. మీరు నాకిచ్చిన ఫ్రీడంరీత్యా ఆ ప్రశ్నకి తావేలేదు. కానీ..."

"ఊ...కానీ?... ఏదైనా వుంటే చెప్పు...ఎనీ ప్రాబ్లమ్"

"నో...నో డాడీ. అయామ్ ఆల్‌రైట్! ఇక దీని గురించి మీరు పెద్దగా ఆలోచించొద్దు. ఇందులో చెప్పరాని రహస్యమేం లేదు. కాని ఎందుకు. ఇక చదువుపైగాని ... మీరన్నట్టు ఉద్యోగంగాని పెళ్ళి విషయాలుగాని ఏవీ ... ఏవీ కాదు. నాకేమిటో అంతా శూన్యంగా కన్పిస్తోంది. జీవితమంతా నిర్లిప్తంగా ... నిస్తేజంగా అన్పిస్తోంది" అని గిరుక్కున వెళ్ళిపోయాడు కొడుకు శివరామ్.

కొడుకు విదేశీ చదువుల గురించి ... అందరూ ప్రశ్నిస్తుంటే ఒకవైపు బాధ ... మరోవైపు కోపం రగులుతోంది సూరి శాస్త్రిలో. ఎలా ఏం చెప్పాలో అర్థం గావడం లేదు.

శివ ఎందుకిలా మారిపోయాడో అర్థంగాక తల బద్దలయిపోతోంది. తన బాధ ఎవరితో ఎలా చెప్పుకోవాలో అర్థం గావడం లేదు. తీరని వెత రగిలిస్తోంది. ఎన్నెన్నో ఊహలు. అందమైన అంతస్తులు ఎవరో డైనమైట్లతో కూలగొట్టినట్టయి పోయింది. అయినా కొడుకుపైన ఒత్తిడి తేలేదు. శివరామ్‌ని నిశితంగా పరిశీలిస్తున్నాడు.

రోజూ వాళ్ళనాన్నమ్మ ఒడిలో తలపెట్టి ఆమె చెప్పే కథలు వింటున్నాడు. ఒక రోజది చూసి విస్తుపోయాడు. తిండికి రమ్మన్నా, తమతో పాటు పిక్చర్‌కి రమ్మన్నా టైం లేదంటూ విరుచుకుపడే ఆనాటి కొడుకేనా అని విస్తుపోయాడు.

ఒక్కోరోజు చిన్న పిల్లల్ని తీసుకొని నదీ తీరంలో ఆటలు. ఒకటే పాటలు. ఎవరయినా చూస్తే ... ఏమిటది పిచ్చిగాని పట్టలేదు కదా! భయం వేసింది.

మానసిక వైద్యుని వద్దకి తీసుకెళ్తేనో...

ప్రయత్నించాడు. అది కుదర్లేదు. ఇక ఒత్తిడి చేస్తే అందరూ పిచ్చివాడనుకొంటారేమో. అనుకుంటే అనుకొన్నార్లే అని ప్రయత్నిస్తే నలుగురి నోట్లో పడి మంచివాడు కాస్తా పిచ్చివాడవుతాడేమో?!

సూరిశాస్త్రికి లోకమంతా తల్లక్రిందులుగా కన్పిస్తోంది.

ఇక ఉండబట్టలేక రాజధానిలో మానసిక వైద్యునితో సంప్రదిస్తేనో అన్న ఆలోచన కల్గింది. అబ్బాయిని తీసుకెళ్ళకుండా పరిస్థితులు చెప్పడంలో తప్పేముందన్పించింది.

ఒకరోజు వెళ్ళాడు. పరిస్థంతా వివరించాడు. డాక్టర్ ప్రకాష్ ఆశ్చర్యపోలేదు. కథాంతా విని తాపీగా అన్నాడు. ఇంటికి వస్తానని. తనను పాత మిత్రునిగానే ఇంట్లో పరిచయం చేయమన్నాడు. ఎవ్వరికీ తాను డాక్టర్‌గా తెలియనీయవద్దన్నాడు. ఏదో పని మీద వచ్చి పది రోజులుంటానని చెప్పమన్నాడు.

ఏర్పాట్లన్నీ జరిగాక. ఒకరోజు డాక్టర్ ప్రకాష్ ఐ.ఎ.ఎస్. సూరి శాస్త్రి ఇంట దిగారు.

తొందరలోనే ఇంట్లో మిత్రునిగా కల్సిపోవడమే గాక శివరామ్‌తో బాతాఖానీలు, ఊరి చివర షికార్లు, నదీ తీరంలో ఇసుకలో పిల్లల్తో ఆటలు, కమ్మని కథలు చెప్పుకోవడాలు... ఎన్నెన్నో.

డాక్టర్ ప్రకాష్, శివరామ్ ఎంతో సన్నిహితులయిపోయారు. ఒకరినొకరు అర్థం చేసుకున్నారు. ఒకరోజు డాక్టర్ ప్రకాష్ తన పని పరిపూర్ణంగా విజయవంతమయిందని చెప్పి శలవు తీసుకున్నారు.

శివరామ్ దేశమంతా పర్యటిస్తున్నాడు. యూనివర్శిటీలు దూరంగా చెదరగొడ్తున్నా కొన్ని ఆహ్వానించక పోలేదు. ముఖ్యంగా మేధావులు, విద్యార్థులు బలవంతంగా మీటింగ్‌లు పెట్టిస్తున్నాయ్.

అతని భావాలు, ఉద్యమం కొత్తగా వుంది. ఏదో తెలియని భారంలో తామింత కాలం మునిగి వున్నట్టు భావిస్తున్నారంతా. ఎన్నెన్నో ఉద్యమాల్ని ఈ ప్రపంచం చూసినా ఈ తరహా ఉద్యమం ఇదే ప్రథమం. అనూహ్యంగా వుంది. వివిధ భాషల్లో... వివిధ దేశాల పత్రికలు ప్రత్యేకించి అతని ఉద్యమం ఆశయాలకి ప్రత్యేక కాలం కేటాయించి అతని ప్రశ్నలకి మేధావుల్ని జవాబీయమంటుంటే లోకం విస్తుపోయింది. అతనితో పాటు ఉద్యమం, అనుచరులు ప్రపంచమంతా అల్లుకుపోయింది.

అంతవరకూ పిచ్చివానిగా జమకట్టిన సూరిశాస్త్రి ఆ రోజు ఇంగ్లీషు పత్రికలో కొడుకు ఉపన్యాసం చదివాడు ఆసక్తిగా.

"జపాన్‌లో విద్యార్థులెందుకు ఆత్మహత్యలు చేసుకోవాలి. అలాగే ఇతర దేశాల్లోనూ ... చిన్నవయస్సుల్లో వాళ్ళకి మించిన బరువులు - బాధ్యతలు - వేష భాషలు టార్గెట్లు. ప్రక్కవాడితో నిరంతరపోటీ ... అతి మేధావితో అందర్నీ కలిపి పరుగెట్టమనడం వికసించే కుసుమాల్ని నియంత్రిస్తూ బాల్యంలోనే సహజమైన స్వేచ్ఛ, పెద్దల అన్యోన్యత, తల్లి నాయనమ్మల ఒడిలో కమ్మని లోకజ్ఞానంగల కథలు వినడం, నిండా మన్నులో ఆడుకోవడం, తనని తానుగా వుండనీయక పెద్దవాళ్ళ తరహాలో తీర్చిదిద్దాలని బాల్యం నుండి ఉక్కు చట్రాల్లో బంధించి అప్పుడే లోకం అర్థం చేసుకోవడానికి తడబడే ఆ చిన్నారి బుజ్జాయిల్ని అదిలించి గదమాయించి హోర్మ్యాయించి బండెడు పుస్తకాలు భుజాన పడేసి బుర్ర నిండా ఇంటా బయటా స్కూల్లో టార్గెట్ మర మేకులు, ప్రస్కూలు దించి కోరుకున్న వేళ కావలసిన తిండి తినకుండా కంటి నిద్ర స్వేచ్ఛ. ఇష్టాలు లేకుండా అతని వ్యక్తిత్వాన్ని మొగ్గదశలోనే చిదిమివేసి పూర్తిస్థాయి మర యంత్రాలుగా మార్చి ఆడుకొంటున్న ఈ పెద్దలు కాదా నిజమైన పిచ్చివాళ్ళు?

ఇకవాళ్ళకి మానవ జన్మలోని రమ్యత హాయి ఎలా తెలుస్తుంది. మానవత్వం ఎలా తెలుస్తుంది. వాళ్ళు విసుగుతో, పగిలిన భగ్నహృదయరోదనల్తో సతమతమవుతుంటే ఇంట్లో టి.వి.లే అన్నిటికి సరని, వీధిలో క్రికెట్టే సర్వస్వమని. కాస్త ఊహ తెలిస్తే సినీ స్టార్స్ రాజకీయ ఉద్యమాలే జీవితమంటూ పోతే...

ఇక జీవితం ఎంత విషపాత్రోనని వాళ్ళు తిట్టుకొనే విసుక్కొనే ముళ్ళులు. ఏ తండ్రి - ఏ గురువు - ఏ సంఘ సంస్కర్త వింటున్నాడు. ప్రపంచమంతా జరుగుతున్న ఈ బాల్య మేధం ఆపండి. వాళ్ళని పేద తీర్చండి. ప్రపంచ మేధావులు, సంస్కర్తలు మతాధిపతుల్లారా మీమీ నెరియల్నుండి బయటికి వచ్చి మాడండి మీ కళ్ళెదుటే జరుగుతున్న ఈ హృదయ వేదనా హింసని.

ఆ సభలో వేలాది మంది అతని ఉపన్యాసం విని అశ్రువులు వర్షించారు. శివరామ్ వాదనని బల పరుస్తూ దేశ దేశాలంతా ఉద్యమాలు ఆయా ప్రభుత్వాల్ని ప్రణాళికావేత్తల్ని నిలదీసి ప్రశ్నిస్తున్నాయ్.

'బంగారు బాల్యం - జీవితానికి వరం సంరక్షించండి' అప్పుడు ప్రపంచం తనని తానే రక్షించుకొంటుంది. "సేవ్ ద గోల్డెన్ ఛైల్డ్‌హుడ్" సో ద వరల్డ్ సేవ్డ్ బై ఓన్"

ప్రపంచమంతా ఇలా ఎన్నెన్నో రీతుల్లో ఉద్యమాలు. డైరీ పేపర్ క్రింద పెట్టి సూరిశాస్త్రి అనుకొన్నాడు. గతంలోకి అవలోకిస్తూ ... ఇన్ని పుస్తకాలు ... ఇన్ని సబ్జెక్టులు ఇంత పరుగు వేగం వుంటే తన కసలు మాతృభాషయినా పూర్తిగా వచ్చి వుండేదా? అని! బాల్యంలో ప్రశాంతంగా ... వెన్నెల్లో నాయనమ్మ ఒడిలో ఎన్ని కమ్మటి కథలు... వెన్నెల్లో ఎన్ని ఆటలో ... ఏవి ఆ రోజులు నేటి బాలలకి? అయ్యో ఎందుకిలా జరిగిపోతోందీ ఘోరం. పూర్ బోయస్" [illegible] నీళ్ళు తిరుగుతుండగా అనుకొన్నాడు. నా [illegible] భవిష్యత్తు పాడయిందని బాధపడ్డాను. లేదు అలస్సి కన్నందుకు నా జన్మ ధన్యమయింది. భగవంతుడా అలనాటి బంగారు కాలం రేపటి తరం పిల్లలకయినా ప్రసాదించు అని!

## ఆటబొమ్మలు (ముగింపు)

భోజనం ముగించి వంటిల్లు సర్దుకుంటున్న శాంతి చిన్నీ వేసిన కేకతో ముందుగదిలోకి వచ్చింది. అలమరాలోకి దూరి దాక్కుంటూ ఇంకు సీసా క్రిందపడేశాడు బాబీ. సీసా పగిలి ఇంకు గదినిండా చిందిపడింది.

ఆ పొరపాటు పనికి వాడినేవిధంగా శిక్షించాలో బోధపడని శాంతి గది శుభ్రం చేసి, కథలు చెప్తానంటూ తన ప్రక్కన పడుకోబెట్టుకుంది పిల్లలిద్దరినీ.

సాయంత్రం శివరాం రాగానే ఆరోజు మనవడు చేసిన ఘనకార్యాన్ని చెపుతూ చివరగా "ఈ గడుగ్గాయిని ఈ మధ్య కొత్తగా పిల్లల కోసం పెట్టిన 'హాలిడేహోమ్' లో ఈ నెల రోజులపాటూ వుంచితే మంచిదేమోరా బాబూ!" అంటూ శలవిచ్చారు.

ఆ రాత్రి జరిగిన తర్జన-భర్జనల అనంతరం అంతా కలిపి మరునాడు బాబీని 'చిల్డ్రన్స్ హాలీడే హోమ్'లో చేర్పించుదామన్న నిర్ణయానికి వచ్చారు.

బాబీని 'హాలిడే హోమ్'లో చేర్చి వచ్చిన రోజున తుఫాను బీభత్సంలా వున్న ఇల్లంతా శుభ్రంగా తుడిచి సర్దుకుంది శాంతి. పెద్ద తుఫాను వచ్చి తగ్గినంత ప్రశాంతంగా వున్న ఆ ఇంట సాయంత్రమయ్యేప్పటికి గాలి స్థంభించిన అనుభూతితో విలవిల్లాడింది శాంతి మనసు.

మరునాడు ఏదో ఒక మూల కూర్చుని చడీ-చప్పుడూ లేకుండా ఆడుకుంటున్న చిన్నీ గునగున పాటలు తప్ప ఇల్లంతా బోసిపోయి జీవ కళ కోల్పోయిన అనుభూతికి లోనయ్యారు అప్పటిదాకా బాబీ తుఫాను సందడికి అలవాటుపడిన ఆ కుటుంబసభ్యులు.

రోజూ పిల్లల అరుపులూ-పరుగుల మధ్య హడావుడిగా పని చేసుకునే శాంతికి, చేతినిండా పనిలేక సర్దిందే సర్దుతూ ప్రియమైన ఆటబొమ్మకోసం వెదుకు లాడే పసిపాపలా - ఆ గదిలోకీ - ఈ గదిలోకీ దిగులుగా తిరుగులాడింది శాంతి.

మూడోనాటి సాయంకాలానికి ఆ ఇంటిలోని స్తబ్ధత భరించడం దుర్భరంగా తోచింది శాంతికి. అరలలోని 'ఆటబొమ్మలు' తమ ప్రియనేస్తం కానరాక మౌనంగా రోదిస్తున్న భావన కలుగగా శాంతి కళ్ళు చెమ్మగిల్లాయి. ఆటా-పాటా లేకుండా ఒంటరిగా కిటికీలో కూర్చుని దిగాలుగా రోడ్డువైపు చూస్తోంది చిన్నీ.

దూరంగా తండ్రి చేయి పట్టుకుని నడచి వస్తున్న బాబీని చూడగానే కిటికీలో నుంచి ఛెంగున దూకి 'అన్నా' అని అరుస్తూ ఒక్క పరుగున బాబీని చేరుకుంది చిన్నీ.

ఆ సాయం సమయాన చల్లగావీచిన పిల్లతెమ్మెరతో ఆ ఇంటిలోని ఆటబొమ్మలన్నీ జీవకళతో ఆహ్లాదంగా కదలాడుతూ తమ ప్రియనేస్తానికి స్వాగతం పలుకుతున్నాయి. ఆప్యాయంగా బాబీని హృదయానికి హత్తుకున్న శాంతి కళ్ళు నీ 'ఆట బొమ్మలు' కదలాడకుండానే బ్రతుకలేమురా కన్నా అన్నట్టు జలజలా వర్షించాయి.

### సుపుత్రుడు

"ఎన్ని సార్లు చెప్పినా సిగ్గు లేదురా వెధవా... మా కాలంలో అయితే, మేం. వీధి దీపం క్రింద చదువుకొని మొదటి క్లాస్‌లో పాసయ్యేవాళ్ళం" కోపంగా అన్నాడు సుబ్రహ్మణ్యం.

"ఇప్పుడు వీథుల్లో దీపాలెక్కడ వెలుగుతున్నాయనీ" కుమారరత్నం ఎదురు ప్రశ్న.

—కె.వి. అక్కయ్య

# Top Literary Prize For Telugu Poet

NEW DELHI (UNI) — Telugu poet C. Narayan Reddy has been chosen for the 1988 jnanpeeth award, the country's most prestigious literary honor.

The award is being given to Reddy, the Vice-Chancellor of Telugu University, Hyderabad, for his works during the period 1968-83 of which "Mantalu Manvudu" and "Vishwambhara" are notable.

Reddy is the second Telugu writer to be honored with this award. The award has gone four times to HIndi and Kannada writers, three times to Bengali and Malayalam writers, twice to Gujarati, Oriya and Marathi writers and once each to Assamese, Punjabi, Tamil, Telugu and Urdu writers.

### 16 Poetic Works

Reddy has written 16 poetic works during 1968-83. Of these Mantalu Manvudu (The Flames and The Man) which won the Sahitya (literary) award in 1974 and Viswambhara, an epic poem in free verse are considered to be masterpieces. Viswambhara, a poetic account of man's victory over obstacles, has won several awards including the kumaran asAn (Kerala), Bilwara (Bharatiya Bhasha Parishad), Calcutta, Soviet Land Nehru and Mohini Das awards.

Reddy's poems are a blend of lyrical romanticism, progressive optimism, humanism and realism.

Born in 1931 Reddy published a volume of lyrics entitled Navvani Puvvu (Bashful Flower) in his teens. He has published 40 collections of poems so far.

Reddy has also written lyrical plays and dramas. As a craftsman in Telugu poetry, he is considered a trendsetter for his several successful experiments.

Reddy is also a noted literary critic.

## ఆచార్య డా॥ సి. నారాయణరెడ్డి గారికి "జ్ఞానపీఠ్" అవార్డు:

కవి, గాయకుడు, విమర్శకులు, ఆచార్యులు, కులపతి, గేయ కవితా దురంధరుడు, సినీకవి, మహామనిషి, రాజాలక్ష్మీ అవార్డు, తెలుగు కళాసమితి "కే.వి. రావు-జ్యోతిరావు" అవార్డు గ్రహీత డా. సినారెకు భారత దేశంలో అత్యుత్తమ సాహితీ బహుమతి "జ్ఞానపీఠ్" అవార్డు లభించింది. గత ఇరవై ఐదు సంవత్సరములో తెలుగు వారికి ఇది రెండవ సారి లభించడం. ప్రథమంగా కవిసామ్రాట్ 'విశ్వనాథ సత్యనారాయణ' గారికి లభించింది. ఉగాది (1988) సందర్భమున సినారె గారు 'మనమధ్యకు విచ్చేయడం తమకు విదితమే. పెక్కు గేయకావ్యములు రచించిన సినారె కవితలలో "విశ్వంభర", "మంటలు-మానవుడు" తలమానికమైనవి. గత ఐదు సంవత్సరములుగా రాష్ట్రానికి బహుమాన గ్రహీతకు [illegible] అంతర్జాతీయ బహుమానములు లభించడం గర్వకారణం. మా యందరి తరఫున డా. సి. నా. రె కు తె. క. స. అభినందనలు తెలుపుతున్నది ——— కె. ర.

## కీర్తిశేషులు "ఆచార్య ఆత్రేయ"

ప్రముఖ కవులు, నాటిక రచయిత, సినీకవి ఆచార్య ఆత్రేయ అనబడే కిడాంబి వెంకట నరసింహాచార్యులు తమ 69వ ఏట హృద్రోగముతో పరమపదించారని తెలుపుటకు విచారిస్తున్నాము. "ఆత్మబలం", మూగ మనసులు, మంచి మనసులు, తేనెమనసులు, దసరాబుల్లోడు మొదలగు సినిమాలలో బహుజనాదరణ పొందిన పాటల రచయితగా తమకు తామే. అంతేగాక "కప్పలు", అనే నాటిక ద్వారా కూడా ప్రసిద్ధిపొందారు. "ఏది ఎవరికి [illegible] మరచే ఆ "యిది"వుంది" [illegible] ఎన్నో గీతాలను యిచ్చారు. తె.క.స. వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నది. కె.ర.

Authentic
South Indian Cuisine

35-66 73rd Street
Jackson Heights, N.Y. 11372
(718) 478-8822

UDUPI

UTHAPPAM DOSAI UPPUMA POORI IDLI

---

Authentic
North Indian Cuisine
72-23 37th Avenue
Jackson Heights, New York
(718) 424- 2299

UDUPI

EXPRESS



"There is no equal to these in all the worlds to captivate people — charity, friendship, compassion towards beings and sweet words."

—Subhashita

MADRAS WOODLANDS

Management Welcomes

# ALL OF YOU.

AUTHENTIC SOUTH INDIAN CUISINE
WITH DELICIOUS VEGETABLE SPECIALITIES
OPEN 7 DAYS - CREDIT CARDS ACCEPTED

FOR RESERVATIONS CALL: (212) 759-2440/1

208 E 49th Street (Between 1st & 2nd Ave.)
New York, NY. (Near U.N.)




• **22 kt. GOLD SETS**
EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

• **FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

**बैंक ऑफ़ इंडिया** **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# ఇందుప్రియ (సీరియల్)

## ④ — పాటిబండ్ల విజయలక్ష్మి

తెల్లవారి షూటింగ్ స్పాట్‌లో కలుసుకున్నప్పుడు శ్రీహర్షతో ఎంత మామూలుగా వుండాలని ప్రయత్నించినా....అతను ఆమెవల్ల ఏదో అపరాధం జరిగినట్లుగా ఆమె తనను అవమానించినట్లుగా ఆమెను తప్పుకొని తిరుగుతూ ఎక్కువసేపు సెకండ్ హీరోయిన్‌గా నటిస్తున్న ఉషతో జోక్స్ వేస్తూ గడిపాడు మధ్యాహ్నంవరకు.

అతను అంతగా తప్పించుకు తిరుగుతుంటే తనుమట్టుకు అతన్ని పలకరించాల్సిన పనేం వుంది? అనుకొని ఇందు మౌనంగా వుండి పోయింది.

వాళ్ళిద్దరి ప్రవర్తననూ గమనిస్తున్న గౌతమ్‌కు అనుమానం వచ్చింది. గెస్టుహౌస్‌లో ఏదో జరిగి వుంటుంది. లంచ్ టైమ్‌లో ఇందును కలిసి విషయం తెలుసుకోవాలనుకున్నాడు.

శ్రీహర్ష ఉషా వాళ్ళతోపాటు వాళ్ళ రూమ్‌కు వెళ్ళాడు లంచ్ తీసుకోవడానికి. ఒంటరిగా కూర్చొని ఆలోచిస్తున్న ఇందు దగ్గిరగా వచ్చిన గౌతమ్

"ఇందుప్రియా! రండి భోంచేద్దాం...." అన్నాడు.

"నాకు ఆకలిగా లేదండీ! మీరు భోంచేయండి" అంది.

"డోంట్ బీ సిల్లీ ఐసే, తినకపోతే పనెలా చేస్తాం, కమాన్!" అంటూ చనువుగా చేయి పట్టుకొని కుర్చీలోనుంచి లేపాడు. అతని మాట తీసివేయలేక అతన్ని అనుసరించింది ఇందు.

తమ రూమ్‌వైపు తీసుకెళుతూ బోయ్‌ని భోజనం అరేంజ్ చేయమని చెప్పాడు గౌతమ్.

భోంచేస్తున్న ఇందు మనసులో ఏదో బాధపడుతూందని గ్రహించాడు గౌతమ్.

ప్లేట్‌లో వేళ్ళతో గీతలు గీస్తూ అన్యమనస్కంగా వున్న ఇందుప్రియవైపు తలెత్తి చూశాడు గౌతమ్.

"ఇందుప్రియా? ఏవిటి అదోలా వున్నారు? నా దగ్గరకూడా రహస్యమా? ఏం జరిగింది?"

గౌతమ్ ఎంతో చనువుగా అడుగుతుంటే వెంటనే ఏం బదులు చెప్పాలో తోచలేదు. జరిగిన విషయంకూడా తను అంతగా ఆలోచించి మనసు పాడు చేసుకోవాల్సినంత పెద్ద విషయంకాదు. ఏదో ఒక బలహీన క్షణంలో ప్రతి మగవాడూ అలా ప్రవర్తించడం సహజమేమో! అదీ ఈ సినీ రంగంలో సర్వ సాధారణమైన విషయంగా వారికి అనిపించడంలో కూడా ఆశ్చర్యం లేదు. దానికి తనెందుకు ప్రాముఖ్యత యిచ్చి బాధపడాలి? చూసే వాళ్ళందరికీ కొంపలంటుకుపోయినట్లు తనెందుకు చివారంగా కనిపించాలి? మనసులో ఆ ఆలోచన రాగానే సన్నటి నవ్వు పెదాలమీద పులుముకొని

"అదేం లేదండీ! ఎందుకో ప్రొద్దుటి నుంచి అమ్మ జ్ఞాపకం వస్తోంది పదేపదే. అందుకే మనసు బావుండలేదు" అంది తల దించుకొని.

"రెండు రోజులకే అమ్మకోసం బెంగపడ్డారన్న మాట? మరో రెండు రోజుల్లో షూటింగ్ అయిపోతుంది. మనం మద్రాసు వెళ్ళిపోతాం. చిన్నపిల్లలా అమ్మకోసం దిగులుపడుతున్నారని తెలిస్తే మన వాళ్ళంతా ఎగతాళి చేస్తారు. ముఖ్యంగా ఈ సినీ రంగంలో మన మనసులో ఎలాంటి బాధలున్నా పైకి నవ్వుతూ కనిపించాలి. లేని హుషారు తెచ్చుకొని నవ్వుతూ, నవ్విస్తూ వుండాలి. అది మొట్టమొదటి క్వాలిఫికేషన్‌గా గుర్తింపబడుతోంది రంగంలో, మనలో ఎంత ట్యాలెంట్ వున్నా, అంద చందాలున్నా అందరికీ దూరంగా నన్నంటుకోకు నామాలకాకీ! అన్నట్లు మనం ఉంటే, పరిశ్రమ మనల్ని దూరంగా ఉంచేసే ప్రమాదముంది. అందుకని అందర్నీ నవ్విస్తూ, కవ్విస్తూ అందీ అందకుండా తప్పించుకొని, అగ్రతారగా నిలబడగలిగితే అప్పుడు యింక ఎలా ప్రవర్తించినా చెల్లుతుంది. అంతవరకూ అందరితో మనమే పూసుకొని తిరగక తప్పదు" అంటూ చెయాల్సిన గీకోపదేశంచేసి లేచి చెయ్యి కడుక్కుని మళ్ళీ తన సీట్లో కూర్చున్నాడు గౌతమ్.

మౌనంగా తనూ లేచి చెయ్యి కడిగేసుకుంది ఇందు "అరే.... అదేవిటి? భోంచేయకుండానే లేచిపోయారేం? నేనేమైనా తప్పుగా మాట్లాడి నొప్పించానా?"

"అదేంలేదు. నాకిప్పుడు ఆకలిగా లేదు. ఇకనుంచీ మీరు చెప్పినట్లు చేయడానికి ప్రయత్నిస్తాను నిజానికి నేను మీకు ఎంతో ఋణపడి వున్నాను. ఎంతో ఆత్మీయంగా నాకు తెలీని విషయాలెన్నో తెలియ జేస్తున్నారు."

"ఇటీజ్ మై డ్యూటీ. మిమ్మల్ని ప్రముఖ తారామణిగా ఆంధ్ర దేశమంతా గుర్తించాలనీ ఆ ప్రముఖ తారను పరిచయంచేసిన వ్యక్తిగా ప్రజలు నన్ను గుర్తుపెట్టుకోవాలన్నదే నా ఆశ చూశారా ఇందులో నా స్వార్థంకూడా వుంది కనుక మీరు నాకు ఋణపడ్డట్టు భావించాల్సిన పనిలేదు. అంతగా మీరు అనుకుంటే ఎప్పుడో ఒకప్పుడు ఏదో రూపేణా ఆ ఋణం మీరు తీర్చుకునే అవకాశం నేను కల్పిస్తాను. ఓ.కే. టచప్ చేసుకుని రెడీగా వుండండి. షాట్ రెడీ అవ్వగానే పిలుస్తాను. అంటూ లేచి వెళ్ళిపోయాడు గౌతమ్.

అలసటగా కళ్ళు మూసుకుని సోఫాలో తల వెనక్కు వాల్చి పడుకున్న ఇందుప్రియకు గౌతమ్ మాటలే మనసులో మెదులుతున్నాయి.

* * *

ఊటీలో షూటింగ్ ముగించుకుని యూనిట్‌తోపాటు మద్రాసు తిరిగి వచ్చింది ఇందుప్రియ. శ్రీహర్ష ఆ తర్వాత షూటింగ్ జరిగిన నాలుగు రోజులూ అంటీముట్టనట్లు ప్రవర్తించినా యాక్షన్ విషయంలో ఏమాత్రం లోపం రానివ్వకుండా డ్యూయెట్ సాంగ్ అద్భుతంగా వచ్చేలా సహకరించాడు. మద్రాసు వచ్చిన రెండోరోజు షూటింగ్‌కు వాహినీ స్టూడియోకు వెళ్ళిన ఇందుప్రియను వెదుక్కుంటూ వచ్చింది అర్జంటిస్టు క్రాంతి.

"హల్లో, క్రాంతీ బావున్నావా?" అంటూ తనే ఎదురెళ్ళి పలకరించింది ఇందు, తమ మొదటి పరిచయాన్ని పురస్కరించుకొని.

"ఫైన్ థ్యాంక్యూ! మీరెలా వున్నారు. బాగా బిజీ అయిపోయినట్లున్నారు."

"పెద్ద బిజీ ఏమీకాదు, ప్రస్తుతం ఓ నాలుగు పిక్చర్స్‌లో నటిస్తున్నాను" అంది ఇందు నవ్వుతూ.

"ఇదిగోండి మీ యింటర్వ్యూ మా మ్యాగజైన్‌లో పబ్లిష్ అయింది" అంటూ బ్యాగ్‌లో నుంచి మాగజైన్ తీసి ఇందుకిచ్చింది క్రాంతి.

తనని ప్రశ్నలు తెలుగులో అడిగినా అందమైన అద్భుతమైన పదజాలంలో క్రాంతి చక్కటి ఇంగ్లీషులో వ్రాసిన ఆ ఇంటర్వ్యూ చదివి ఇందు ఎంతో సంతోషపడింది.

"థ్యాంక్యూ వెరీమచ్! నేను చెప్పినదానికంటే బాగా వ్రాశారు మీరు. ఇదంతా నా గొప్పతనమే అనుకుంటారు కాబోలు పాఠకులు" అంటూ నవ్వుతున్న ఇందువైపు అడ్మైరింగ్‌గా చూస్తూ

"పాఠకులు అనుకుంటారు కాబోలని మీరు నవ్వుతున్నారు. ఇక్కడ కొందరు అసలు వారే సమాధానాలూ చెప్పకుండానే అన్నీ మేమే వ్రాసుకుపోయినా, అదంతా తమ గొప్పతనమే అన్నట్లు ప్రవర్తిస్తారు తెలుసా? అఫ్‌కోర్స్ కొందరు చక్కగా యింటర్వ్యూకు అవసరమైన విషయాలు ఎంతో విపులంగా చెప్పేవారు కూడా ఉన్నారనుకోండి. బై దిబై మీ యింటర్వ్యూ, మీ ఫొటో చూసి ప్రస్తుతం సౌత్ ఇండియాలో హిందీ పిక్చర్ తీయాలనుకుంటున్న హిందీ చిత్రనిర్మాత, కం హీరో రాజీవ్ ప్రొడక్షన్‌వారు తీయబోయే హిందీ చిత్రంలో మిమ్మల్ని హిందీ తెరకు పరిచయం చేయాలనే ఆసక్తి కనపరచారు ఈవెనింగ్ మీకు షూటింగ్ లేకపోతే ఆయన వచ్చి మిమ్మల్ని ఇంటిదగ్గర కలుస్తానన్నారు" అంది క్రాంతి.

"ఆ విషయాలన్నీ నారాయణరావు అంకుల్ చూస్తున్నారు ఆయన్ని కాంటాక్టు చేయమని చెప్పండి" అంది ఇందు వినయంగా.

"నో....నో అలా చెబితే ఆయన ఫీలౌతారేమో! నేను గౌతమ్ గారితో మాట్లాడతాను" అంటూ లేచింది క్రాంతి.

క్రాంతి వివరాలు చెప్పగానే గౌతమ్‌తోపాటు శ్రీహర్షకూడా అభినందనలంద జేశాడు ఇందుకు. ఆ రోజు సాయంత్రం ఇందు యింటిదగ్గరే సమావేశానికి ఏర్పాట్లు చేశాడు గౌతమ్, రాజీవ్‌కుమార్‌తో మాట్లాడి.

అన్ని విషయాలూ నారాయణరావే మాట్లాడాడు. సౌత్ ఇండియన్ హీరోనే పెడితే వెరైటీగా వుంటుంది కదా! అని సజెస్టు చేశాడు గౌతమ్, ఆ మాట విన్న రాజీవ్‌కు కొద్దిగా కోపంవచ్చినా తమాయించుకొని నవ్వుతూ "నా పిక్చర్‌లో మరొక హీరోని ఎలా పెడతాను? మరో హీరో పాత్ర

ఉంటే తప్ప ఆ అవకాశం లేదు ఇందులో హీరోయిన్ డ్యూయెల్ రోల్ అయినా ఒక హీరోయిన్ పిక్చర్ మధ్యలోనే చనిపోవడంవల్ల రెండో హీరో అవసరం లేదు అని స్పష్టంగా కథ వివరించి కాల్షీట్లు, రెమ్యూనిరేషన్ అన్నీ సెటిల్ చేసుకొని పెద్ద మొత్తం అడ్వాన్స్‌కూడా యిచ్చి వెళ్ళాడు రాజీవ్ కుమార్.

o o o

ఒక విధంగా చిత్ర సీమలో స్థిరపడింది మంచి హీరోయిన్‌గా. అప్పుడప్పుడూ ఏవో చిన్న చిన్న చేదు అనుభవాలు తప్ప చెప్పుకోదగ్గంతగా సంఘటనలేవీ మళ్ళీ ఇందుప్రియ జీవితంలో ఎదురవ్వలేదనే చెప్పవచ్చు. కాలం ఎప్పుడూ ఒకే విధంగా సాగితే యికదాని ప్రత్యేకత ఏముంది? ఆ రోజు కాశ్మీర్ అవుట్‌డోర్ షూటింగ్‌కు వెళ్ళాలని ప్రయాణమవుతూంది ఇందుప్రియ. మురళి అంతక్రితం ఒకసారి చెల్లెలితో వెళ్ళి ఉండటంవల్ల మళ్ళీ వెళ్ళడానికి అంతగా యింట్రస్టు చూపించలేదు. ఆ చలికి తట్టుకోలేనని తండ్రి నిరాకరించాడు. తండ్రికి యిబ్బంది అవుతుందని తల్లి రానన్నది. అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అమ్మాయినే తోడుగా తీసుకు వెళదామని నిర్ణయించుకుంది ఇందుప్రియ గౌతమ్ ఎలాగూ వస్తున్నాడు గనుక యింక భయంలేదులెమ్మని తల్లికి సర్ది చెప్పింది. ఇందుప్రియతోపాటు నటిస్తున్న శ్రీహర్ష మరో యిద్దరు క్యారెక్టర్ ఆర్టిస్టులు యూనిట్ సభ్యులు కాశ్మీర్ ప్రయాణమయ్యారు.

గౌతమ్, శ్రీహర్ష మరో ఇద్దరు ఆర్టిస్టులు ప్రొడ్యూసర్ ఫ్లయిట్‌లో బయలుదేరారు మిగతా యూనిట్ అంతా ట్రైన్‌లో ముందే బయలుదేరి వెళ్ళారు. వాళ్ళతోపాటే అసిస్టెంట్ జయనుకూడా పంపించింది ఇందుప్రియ.

కాశ్మీర్‌లో ఆ సమయంలో విపరీతంగా మంచు కురుస్తోంది. చలికి తట్టుకోవడం చాలా అసాధ్యంగా కనిపిస్తోంది. ఎన్ని ఓవర్‌కోట్లు వేసుకున్నా వెన్నులో నుంచి చలి తన్నుకొని వస్తూ పళ్ళు టకటక లాడించేస్తోంది. చేతులకుకూడా గ్లౌజెస్ వేసుకొని కావలసిన ప్రొటెక్షన్ తీసుకొని వస్తున్నారు. ఇందూ, శ్రీహర్షల డ్యూయెట్ సాంగ్ చిత్రీకరణ జరుగుతోంది. ఆ రోజు ఊటీలో ఆ సంఘటన తర్వాత మళ్ళీ శ్రీహర్ష ఎప్పుడూ అసభ్యంగా ప్రవర్తించ లేదు. అయితే ప్రేమ సన్నివేశాలలో అతని నటన ఎక్స్‌ట్రీమ్‌గా వున్నా గత్యంతరం లేక ఎలాగో నటనేకదా అని, సమర్ధించుకునేది ఇందు. అంతరంతరాలలో కృష్ణ మాటలు ప్రతిధ్వనిస్తున్నా తననితాను మభ్యపెట్టుకుంటూ గడుపుకొంది ఇందుప్రియ. ఆ రోజు మంచు కురవడం మరీ ఎక్కువ కావడంతో షూటింగ్ పాకప్ చేసుకొని యూనిట్ మొత్తం హోటల్స్‌కు చేరుకున్నారు.

అసిస్టెంట్ జయ రగ్గు ఒంటినిండా కప్పుకొని ఒక మూల ముడుచుకొని పడుకుంది. దానికి ఆ వాతావరణంలో రెండురోజులుంటే తనుకూడా మంచుముక్కలా మారిపోతానేమోనన్న భయం పట్టుకుంది ఇందు పిలిచినా పలక్కుండా మూడంకె వేసి పడుకుంది. తనలో తానే నవ్వుకొని కిటికీ దగ్గరగా చైర్ జరుపుకొని కూర్చొని కాశ్మీర్ లోయలు అందాన్ని చూస్తూ పచ్చటి చెట్లు తెల్లటి మేలిముసుగు వేసుకున్న నవకన్యలా కనిపిస్తుంటే, ఆ అందాల ప్రకృతి సోయగాన్ని అవలోకిస్తున్న ఇందుప్రియకు ఆ చల్లని ప్రశాంత వాతావరణంలో కృష్ణ గుర్తుకు వచ్చాడు.

అతని మాటలు వినివుంటే ఈపాటికి అతని అర్ధాంగిగా తన జీవితానికి ఒక సార్ధకత చేకూర్చుకొని, అతని అనురాగవాహినిలో తేలియాడుతుండేది.... కానీ ఇప్పటి ఈ కీర్తి.... ఈ గుర్తింపు సమాజంలో తనకు వుండేనా? అని సవాల్ చేస్తోంది. మనసు మరో ప్రక్క.

ఈ కీర్తి.... ఈ గుర్తింపు.... ఈ అభిమానాలూ శాశ్వతమనుకుంటున్నారా? ఇవన్నీ తాత్కాలికమే నీకు చిత్రసీమలో మార్కెట్ తగ్గిపోయినరోజున నీ ముఖం చూసేవాళ్ళుకూడా వుండరు. ఇవన్నీ కృత్రిమమైన అభిమానాలూ, ఆప్యాయతలే. ఇక్కడ ఏ ఒక్కరివల్లా స్వచ్ఛంగా వుండదు. ఎదురుగా ఎంతో గొప్పగా నిన్ను మహారాణిలా గౌరవించే ప్రొడ్యూసర్ అవతలికి వెళ్ళి నిన్నుగురించి ఎంత హీనంగా మాట్లాడుతాడో నీకు తెలీదు. నల్లనివన్నీ నీళ్ళు తెల్లనివన్నీ పాలు అనుకునే నీకు రూపాయికి రెండుప్రక్కలా వుండే బొమ్మా బొరుసుల్లా ఇక్కడ వ్యక్తులు రెండు రకాలుగా ఉంటారనీ, పైకి కనిపించేది ఒక రకం, లోపల వుండేది ఒక రకం అనీ నీకు తెలీదు ఇందుప్రియా. ముందు ముందు అనుభవంమీద నీకే తెలుస్తుంది. నేను ఈ చిత్రపరిశ్రమలో ఎన్ని అవస్థలు పడి ఈ నాడీ స్థితిలోకి చేరుకున్నానో. నీకు తెలీదు, నా జీవితమే పణంగా ఒడ్డి, నంబర్ వన్ స్థానాన్ని చేరుకున్నాను కానీ.... ఒక్కసారిగా నన్నందరూ మర్చిపోయారు. ఆకాశంలో విహరిస్తున్న నన్ను ఒక్కసారిగా భూమిమీదకు విసరికొట్టారు. మళ్ళీ క్రొత్త అమ్మాయి వస్తుంది. అప్పుడు నిన్నూ అలాగే మర్చిపోతారు. అలా మరచిపోతే నువ్వు ఆశ్చర్యపడనక్కర్లేదు. మరచిపోకపోతేనే ఆశ్చర్యపడాలి" అంటూ తనను బర్త్‌డే పార్టీకి పిలిచి తన మనసులోని బాధను వెళ్ళగక్కుతున్న ప్రియాదేవి మాటలు ఆరోజు తేలిగ్గా కొట్టి పారేసినా ఆమె మాటల్లో నిజం లేకపోలేదు, అని యిప్పుడనిపిస్తుంది. ఆ తర్వాతే ఫైనాన్సర్‌గా మారి చిత్రరంగంమీద పగ తీర్చుకుందట ప్రియాదేవి.

కృష్ణను పెళ్ళాడివుంటే అతనితో తన జీవితం ఎంతో ఆనందమయంగా సాగిపోయి వుండేది. అందులో ఎలాంటి సందేహం లేదు. నటిగా ఏదో సాధిద్దామని చిత్రసీమలో అడుగుపెట్టాను. ఎంతో కొంత సాధించాను. కానీ ఈ జీవితం తృప్తిగా లేదు. అంతటా కృత్రిమత్వం, అడుగడుగునా ఏదో వెలితి. ఏదో పోగొట్టుకున్న ఆవేదన. అనుకోకుండా కుటుంబ బాధ్యతలన్నీ నెత్తిన పడిపోయాయి. తనను నమ్ముకొని, తన అండగా వుండాలని వచ్చిన తల్లీతండ్రి అన్నా, చెల్లీ ఇప్పుడు తనకు విడదీయరాని బంధాలయిపోయారు. నాన్న ఉద్యోగం మానేశారు. ఎలాగూ రిటైర్ అయ్యే టైమే కదా అని. నీ మంచీ చెడ్డా ఎవరు చూస్తారు? అంటూ అన్నయ్యకూడా మద్రాసు వచ్చాడు చేతినిండా కావలసినంత డబ్బు వుంటే, స్నేహితులూ, వ్యసనాలూ వెతుక్కుంటూ వస్తాయన్నమాట అన్నయ్య విషయంలో అక్షరాలా నిజమైంది. ఇప్పుడు వాళ్ళ బాధ్యత తను తప్పించుకోలేనిది.

వసుధ, ఇప్పటికి కూడా మించిపోయింది లేదు. నీవు కోరుకున్న కీర్తిప్రతిష్ఠలు నటిగా ఒక గుర్తింపు సాధించావు. ఇప్పుడింక కృష్ణను పెళ్ళి చేసుకోవడానికి, ఏమిటి నీకభ్యంతరం? అంటుంది నిజమే తనకు అభ్యంతరం లేదు. కానీ....కృష్ణకు....కృష్ణకు అభ్యంతరం వుండవచ్చుగా. ఉత్తరాలు మాత్రం ఎంతో స్నేహంగా ఇప్పటికీ వ్రాస్తున్నాడు. కానీ మళ్ళీ ఎప్పుడూ పెళ్ళిప్రసక్తి తీసుకురాలేదు.

సినీ జీవితాలనుగురించి కృష్ణ అభిప్రాయాలు తనకు తెలుసు. తెలిసీ తనను, అతను పెళ్ళి చేసుకుంటాడని వెనకటి ప్రేమాభిమానాలు అతనిలో మిగిలి వుంటాయని తను అనుకుంటే బహుశా అది అత్యాశే అవుతుందేమో?

ఆలోచనల్లో మునిగిపోయిన ఇందు చుట్టూ చీకట్లు ముసురుకోవడాన్ని గమనించలేదు. భరించలేని చలి, మూలగా వున్న చలి కాచుకొనే ఫైర్‌ప్లేస్ దగ్గరికి వెళ్ళి అందులో మరో రెండు కట్టెలు వేసి దగ్గరగా చైర్ జరుపుకొని కూర్చుంది. శరీరానికి కొద్దిగా వెచ్చదనం తగులుతూ హాయనిపించింది భగభగ మండుతున్న ఆ మంటల్లోకి చూస్తున్న ఇందుప్రియను కృష్ణ జ్ఞాపకాలు మరింతగా చుట్టుముట్టాయి. అలా ఎంతసేపు కూర్చొందో తెలీదు.

"ఇందూ! ఏమిటంతటి దీర్ఘాలోచన?" అంటూ వెనకగా వచ్చిన గౌతమ్ భుజాలమీద చేతులు వేసేసరికి ఉలిక్కిపడి తిరిగి చూసింది.

అంతలోనే చిన్నగా నవ్వి కూర్చోండి అంటూ ఎదురుగా వున్న చైర్ ముందుకు ఫైర్‌ప్లేస్‌కు దగ్గరగా లాగింది.

అందులో కూర్చుంటూ తదేకంగా ఇందువైపు చూసి "ఏమిటి ఇందూ ఈ రోజు చాలా ఉదాసీనంగా కన్పిస్తున్నావు. ఈ చల్లటి వాతావరణంలో, కాశ్మీర్‌లోయల సోయగాన్ని చూస్తుంటే....మనసు చెప్పిన మాట వినకుండా మారాం చేస్తోంది కదూ! సరిగ్గా నాకూ అలాగే అనిపించి యిలా వెతుక్కుంటూ నీ గదికి వచ్చాను"

గౌతమ్ కళ్ళల్లో లీలగా కదలాడుతున్న భావం అతని మాటల్లో ఎప్పుడూ ఉపయోగించని ఆ దగ్గరితనం ఏకవచనంలో సంబోధించడం, విచిత్రంగా కనిపించింది ఇందుప్రియకు.

అయినా ఏమీ మాటాడకుండా ఒకసారి కళ్ళెత్తి అతనివైపు చూసి, మళ్ళీ మంటవైపు చూస్తూ కట్టెలు లోపలికి నెట్టింది. "అబ్బ ఇందూ, అందీ అందకుండా అలా నీ చిరునవ్వుల జల్లులు కురిపించి నన్ను పిచ్చివాడిని చేసేస్తున్నావు నిన్ను చూసిన క్షణంనుంచీ నా మనసులో నీ రూపాన్ని ప్రతిష్ఠించుకొని. నిన్ను చిత్రరంగాన నంబర్ వన్‌గా నిలబెట్టేంత వరకూ విశ్రమించ కూడదనుకున్నాను. నా కోరిక ఫలించింది. నిన్ను హిందీ చిత్రాలలో కూడా పరిచయంచేసే భాగ్యం కలిగింది. కానీ....

నీకు మాత్రం నామీద దయ కలగలేదు. నన్ను ఎప్పటికి కరుణిస్తావు దేవీ?'

"గౌతమ్ ఏమిటి మీరు మాట్లాడేది? ఏమైంది రోజు మీకు దయచేసి ప్రస్తుతం మీరు, మీరూమ్‌కెళ్ళండి."

"ఏమిటి, నారూమ్‌కు వెళ్ళాలా? ఎముకలు కొరికే చలిలో ఒంటరిగా అగదిలో వుండటం నాకుసాధ్యంకాదు. ఈరోజు ఏమైనాసరే నువ్వునాకోరిక తీర్చాల్సిందే. నీ అంతట నువ్వే ఆహ్వానిస్తావని ఇన్నాళ్ళూ ఎదురు చూశాను. కానీ ఎన్నాళ్ళయినా, నీ సినిమాలూ నీ హీరోలు తప్ప నన్ను ఏమాత్రం కనికరించడంలేదు. ఏది ఏమైనా ఈరోజు నిన్ను వదిలేది లేదు" అంటూ రెండుచేతులూ తన భుజాలపైనవేసి పైకిలేపుతున్న గౌతమ్‌వైపు వెర్రిగా చూసిన ఇందు వెంటనే తెలివి తెచ్చుకొని

"జయా! జయా!" అంటూ పెద్దగా పిలిచింది. పెద్దగా నవ్వుతూ "జయ హాయిగా నిద్రపోతోంది. నువ్వు తెల్లవారేవరకూ పిలిచినా అది లేచే పని కిలేదు. సాయంత్రం దానికిచ్చిన టీలో స్లీపింగ్‌పిల్స్ కలిపి ఇచ్చాను. రేపటివరకూ మననెవరూ డిస్టర్బ్ చేయరు డియర్!" అంటూ అమాంతంగా ఇందును రెండుచేతులతో పైకిలేపి మంచంవైపు నడుస్తున్న గౌతమ్ నోటినుంచి వచ్చిన బ్రాందీ వాసనకు ఇందు కడుపులో దేవి నట్లయింది. అతనిచేతులనుంచి తప్పించుకోడానికి శతవిధాల ప్రయత్నిస్తోంది. కానీ గౌతమ్ ఏకొంచెం కూడా పట్టు సడలించకుండా ఇందును బెడ్‌పై వేసి ఆమెను పూర్తిగా ఆక్రమించడానికి ఉపక్రమించడం చూసిన ఇందు కళ్ళనిండా నీళ్ళూరాయి పొగరుబోతు పోట్లగిత్తచేతిలోపిల్లిలాఇందూగౌతమ్ చేతిలో ఒణకడం అతనికి మరింత బలాన్ని చేకూర్చింది. తనని రక్షించే వారెవరూలేరు, ఈ నాటికో తను ఎంతో గర్వంగా ఏ మాలిన్యం అంట కుండా అగ్రస్థానాన్ని ఆక్రమించగలిగాను, చిత్రసీమలో ఇంక నన్నెవరూ ఏమీచేయలేరు, నా స్థానాన్ని దిగజార్చలేరు, అని కన్న కలలన్నీ ఊహా గానాలు మాత్రమే అని. నిరూపించనున్న ఈ క్షణాలెంత కఠినమైనవి. ధారగా వర్షిస్తున్న కన్నీళ్ళతో ఒక్కసారిగా గౌతమ్ పాదాలమీద పడి వేడుకుంది ఇందు.

"గౌతమ్! ప్లీజ్ నన్ను సర్వనాశనం చేయకు. నాదగ్గర వున్న డబ్బంతా తీసుకో. ఒక్కసారి వసుధను జ్ఞాపకం చేసుకో, మన స్నేహాన్ని కలుషితం చేయకు."

"ఈ సెంటిమెంటల్ డైలాగ్స్ సినిమాలకే పరిమితం. స్నేహాన్ని పవిత్రంగా నిలుపుకుందామనే నా కోరిక కూడా. కమాన్ ఆలస్యం చేయకు రా...." అంటూ ఇందును కౌగిట్లో బంధించి ఆమె పై కొంగు క్రిందకు లాగాడు.

"నో! నో! ఐ విల్ బి రెడీ టు డై, బట్ ఐ డోంట్ ఎలౌ యు టు టచ్ మీ బ్లడీ బాస్టర్డ్!" అంటూ రుద్రకాళిలా లేచి, ముందు గదివైపు పరుగెత్తిన ఇందూ గుమ్మంవరకూ వెళ్ళేలోగా గౌతమ్ ఇందును బలంగా వెనకకు లాగాడు.

సరిగ్గా అప్పుడే కాలింగ్‌బెల్ గణగణ మ్రోగింది. వెర్రిగా తన చేతిలో వున్న ఇందువైపూ, తలుపులవైపూ చూసి "నోరెత్తావంటే నీ పనవే పోతుంది అంటూ ఇందును మంచంవైపు తోసి, వెళ్ళి తలుపులు తీయగానే వైట్ డ్రస్‌లో వున్న బేరర్

"సార్! సప్పర్ ఈజ్ రెడీ! అమ్మగారు ఆర్డర్ చేశారు. ఐటమ్స్ అన్నీ సరిగ్గా వున్నాయో లేదో ఒక్కసారి చెక్ చేసుకోండి" అంటూ గౌతమ్‌ను తప్పించుకొని లోపలికొచ్చి అన్నీ టేబుల్‌మీద సర్దుతూ ఒక్కో అయిటమ్ పేరూ చెప్పడం చూసిన గౌతమ్‌కు వాళ్ళు మండిపోతున్నా ఏమీ అనలేక మౌనంగా బేరర్ చెబుతున్నవన్నీ వింటున్నట్లు నటిస్తున్నాడు.

ఆ కాస్త గ్యాప్‌లో ఇందు తెరిచివున్న తలుపుల్లోనించి బయటపడి శక్తికొద్దీ పరుగెట్టడం మొదలుపెట్టింది. ఎటు వెళుతుందోకూడా తెలీకుండా గుడ్డిగా పరుగెడుతున్న ఇందు పాదాలు, ఇంక నడవడానికి శక్తి లేనట్లు మంచుగడ్డల్లా అయిపోవడంతో, మంచులో ఆ చలిలో నిర్మానుష్యంగా వున్న రోడ్డుప్రక్కన కూలబడింది. చల్లగా తెల్లగా మంచు కురుస్తోంది.

కార్లు వెళ్ళడానికి మార్గం చేశారు. అటూ ఇటూ మంచు పేరుకు పోయి వుంది. ఆ మధ్యమార్గంలోనే చలికి గజ గజ వొణికిపోతూ కూల బడిన ఇందుప్రియ కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయి. మరో అయిదు నిముషాలకు స్పృహ తప్పింది ఇందుప్రియకు.

* * *

కళ్ళు తెరచిన ఇందుప్రియకు ఎదురుగా ప్రియాదేవి నవ్వుముఖం కనిపించడంతో వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లయింది.

"ఇందూ! వేడిగా కాఫీ త్రాగమ్మా!"

మౌనంగా గ్లాసందుకొన్న ఇందుప్రియ కళ్ళలోనుంచి వెచ్చటి కన్నీళ్ళు బుగ్గలపైకి జారాయి.

"నథింగ్ టు వర్రీ యు విల్ బి ఆల్‌రైట్! మొత్తానికి రెండు రోజులపాటు మమ్మల్నందరినీ ఖంగారుపెట్టేశావు. ముందు కాఫీ త్రాగు తీరిగ్గా తర్వాత మాట్లాడుదాం!" అంటూ తలమీద చేయివేసి ఆప్యాయంగా దువ్వుతున్న ప్రియాదేవి చేతిని గట్టిగా పట్టుకొని

"ఆంటీ! మీరిక్కడే వుండండి, నన్ను వదలి వెళ్ళకండి"

"నో! నో! నిన్ను వదిలి వెళ్ళడం లేదమ్మా! నీ మూలంగా షూటింగ్ రెండురోజులు కాన్సిల్ అయిందని గంతులు వేస్తున్నాడు ఆ ప్రొడ్యూసర్. అతనికిప్పుడే నవ్వు జెప్పి పంపించాను.

మొన్న రాత్రి ఎయిర్‌పోర్ట్‌లో కొద్దిగా పని వుండి వెళ్ళివస్తున్నాను దారిలో స్పృహ లేకుండా పడివున్న నిన్ను చూశాను. మరిం కేమీ ఆలోచించకుండా నా కారులో నా గదికి తీసుకొచ్చి డాక్టరుకు ఫోన్ చేశాను మరి కొన్ని గంటలు ఆ మంచులో పడివుంటే చాలా ప్రమాదం జరిగి వుండేదని చెప్పారు డాక్టర్. ఏం జరిగిందమ్మా రాత్రి సమయంలో ఒంటరిగా అక్కడికెందుకొచ్చావు? కొంతసేపు మౌనంగా కూర్చున్న ప్రియాదేవి ఇందునుంచి సమాధానం రాకపోవడంతో

"ఓ.కే ఇప్పుడు నువ్వేమీ చెప్పొద్దు. టేక్ రెస్ట్ నేనో అర గంటలో వచ్చేస్తాను"

అంటూ బయటకు వెళ్ళిపోయింది

ప్రియాదేవి వెళ్ళినవైపే చూస్తూ కాఫీ గ్లాసు పెదాలకు అంటించుకున్న ఇందుప్రియ కళ్ళముందు జరిగిన సంఘటనంతా ఒక్కసారి సినిమా రీలులా గిర్రున తిరిగింది.

భగవంతుడు పంపినట్లు ఆ బేరర్ సమయానికి రాకపోతే తనేమై వుండేది? ఎంతో నమ్మకంగా వుంటూ ఇన్నాళ్ళు స్నేహం నటించిన గౌతమ్ మనసులోనే యింతటి విద్రోహపు బుద్ధులుంటే యింక మిగతా వారిలో వుండటంలో ఆశ్చర్యమేముంది?

కాశ్మీర్ వచ్చిన రెండో రోజు కెమేరామెన్ సుమన్ విచిత్రంగా మాట్లాడాడు.

"మమ్మల్ని ఒక్కరోజైనా భోజనానికి పిలవవేం ఇందూ" అంటూ

ఇన్నాళ్ళ సినిమా పరిభాషలో వాళ్ళు భోజనానికి పిలవమని అడిగితే అర్ధమేమిటో యిటీవలే ఉష చెప్పడంతో గ్రహించినా ఏమీ తెలీనట్లే చిన్నగా నవ్వేసి అక్కడి నుంచి తప్పుకుంది. ఆ తర్వాత హీరో రాజా తనని గురించి కామెంట్ చేయడం వింది.

"ఏమోయ్ సుమన్! ఆడవాళ్ళ ముఖాలను అందంగా తీస్తావు. వాళ్ళు నీకేమిస్తారోయ్! కాస్త మమ్మల్నికూడా కనిపెట్టవోయ్ బాబూ!" అనడం అదేదో పెద్ద జోక్‌లా గౌతమ్, సుమన్ నారాయణరావు అంకుల్ అంతా నవ్వడం చూసిన తనకు వొళ్ళు మండినా మౌనంగా వూరుకుంది.

ఇటీవల కాలంలో యిలాంటి కామెంట్స్ ఒకర్ని ఒకరు ఎదుటి వారికి లభిస్తున్నట్లు చెప్పుకోవడాలూ గమనిస్తూనే వుంది.

నిజానికి తను డిన్నర్‌కు ఆర్డరివ్వలేదు. చెప్పినట్లే ఒక పెద్ద జాబితా చదువుతూ గౌతమ్ అటెన్షన్ తనవైపు తిప్పుకున్న బేరర్ అభినందనీయుడు. అతనిని లోపలికి రానివ్వకుండా తనే అవి అందుకోవాలని గౌతమ్‌చేసిన ప్రయత్నాన్ని వమ్ముచేసిన ఆ బేరర్ నిజంగా తన పాలిట భగవంతుడు. ఆ తర్వాత దేవతలా ప్రియా ఆంటీ రావడంకూడా అదృష్టమే లేకపోతే ఏమై వుండేదో....ఆలోచిస్తూనే మగతగా నిద్రలోకి జారిపోయింది ఇందుప్రియ.

"ఇందూ! నీ పర్మిషన్ లేకుండా ఈ చిత్రంలో నువ్వు నటించవని చెప్పి అడ్వాన్స్ తిప్పి యిచ్చేయడమే కాకుండా వాళ్ళకు నష్టపరిహారం చెల్లించడంతో నోరు మూసుకున్నారు. ఈ రోజు ఈవినింగ్ మనం మద్రాసు బయలుదేరుతున్నాం ఓ.కే."

"ఓ.కే. ఆంటీ! మీరు నా శ్రేయోభిలాషి. మీరేం చెబితే అది తు చ తప్పకుండా అమలు చేయడమే నా పని" అంటూ నవ్వుతున్న ఇందు ముఖాన్ని చేతుల్లోకి తీసుకుని నుదుటిపై ముద్దు పెట్టుకుంది ప్రియాదేవి ఎంతో ఆవేశంగా అర్ధ్రంగా "ఇందూ" అని ఆమె పిలిచిన పిలుపు

ఎంతో విచిత్రంగా ధ్వనించింది. ఆశ్చర్యంగా ప్రియాదేవివైపు చూస్తున్న ఇందును "లేచి రెడీ అవ్వమని చెప్పి గబగబా బాల్కనీవైపు అడుగులు వేసింది ప్రియాదేవి తన ముఖంలో భావాలు ఇందు కంటపడకుండా....

ఇందు. ప్రియాదేవి దగ్గర ఏ విషయం దాచలేదు. తనకు ఎంతో ఆత్మీయంగా వసుధ తర్వాత అంత ఆప్తురాలిగా అనిపించిన ఆమె దగ్గర నిజాన్ని దాచాలనికూడా అనిపించలేదు.

అప్పుడు జరిగిన విషయం వసుధతో ఏమని చెబుతుంది? కంచే చేనుమేస్తే ఎవరితో చెప్పాలి? తనకు ఎంతో ఆప్తుడనుకున్న నారాయణ రావు అంకుల్ దగ్గరకూడా చెప్పలేని విషయమిది. నీ అల్లుడు యిలాంటి వాడంటే అతనెంత బాధ పడతాడు? ఈ విషయాన్ని తన మనసులోనే సమాధి చేయాలి. ఏదో బలహీన క్షణంలో గౌతమ్ ప్రవర్తించిన తీరు ఘోరమైనదే అయినా అతను తనకు చేసిన మేలుకు అతన్ని క్షమించక తప్పదు.

కాకపోతే యిప్పటి తన మనఃస్థితి షూటింగ్ చేయడానికి అనువుగా లేదు. అందుకే ఆంటీతో చెప్పి కాంట్రాక్టు రద్దు చేయించింది.

ఆంటీ మాటకు యిండస్ట్రీలో తిరుగులేదు కారణం ఆమె దగ్గర కావలసినంత డబ్బు వుంది. డబ్బుకు అంతా లొంగినా లొంగకపోయినా సినిమా ఇండస్ట్రీలో చాలామంది పెద్దల్ని దాసుల్ని చేసుకోవచ్చు స్టేటస్ మెయింటైన్ చేయడానికి ఎంత వడ్డీకైనా డబ్బు అప్పు తెచ్చి, ఫాల్స్ ప్రిస్టేజ్‌తో బ్రతికేవాళ్ళు చాలామంది వున్నారిక్కడ.

అలాంటి వాళ్ళందరికీ అప్పులిచ్చే ప్రియాదేవి దేవత! వాళ్ళందరి దృష్టిలో అయితే అన్న టైమ్ ప్రకారం డబ్బు అప్పగించకపోతే వాళ్ళను నిర్దాక్షిణ్యంగా చేసి మరీ వసూలు చేస్తుందామె. చాలా స్ట్రిక్టు ఆ విషయంలో ఆంటీ మాటల్లో ఈ యిండస్ట్రీపట్ల ఏదో తెలియని ద్వేషత వ్యక్తమవుతుంటుంది. కారణమేమిటో తెలుసుకోవాలి. కృష్ణలాగే తనకు పరిచయమైన మొట్ట మొదటి రోజే ఎన్నో సలహాలిచ్చింది ఈ పరిశ్రమలో నటి కావాలంటే తప్పనిసరిగా శరీరాన్ని పణంగా పెట్టాలి. అందుకు నువ్వు సిద్ధంగా లేనప్పుడు నీ మనసుకు నచ్చినవాడిని పెళ్ళి చేసుకొని హాయిగా జీవితాన్ని గడిపి అనుభవించు ...

ఆరోజు ఆంటీ పుట్టిన రోజని తనకు ఇన్విటేషన్ రావడం. వెళ్ళాలా వద్దా అని తర్జన భర్జనలు జరగటం, చివరికి, గౌతమ్ వసుధ తనూ, మురళీ అన్నయ్యా. కలిసి ఆపార్టీకి వెళ్ళడం ఇప్పటికీ జ్ఞాపకం వుంది. ఆరోజు ఆమె ఒకమంచి డిస్ట్రిబ్యూటర్. అందులోనూ మద్రాసులో ఆమె మాటకు తిరుగులేదు తెలుసుకున్న తరువాత ఆ ఫంక్షన్‌కు వెళ్ళాలని నిర్ణయించుకుంది నారాయణరావు అంకుల్ ఒక్కరు తప్పించి మిగతా అంతా ప్రోత్సహించారు.

"అదో తిక్కమనిషి దానితో స్నేహం పెంచుకోక పోవడమే ఉత్తమం" అన్నాడు. ఎప్పుడూ ఆయన మాటకు వంతపాడే గౌతమ్ ఆరోజు చాలా కోపంగా నారాయణరావు మాటల్ని ఖండించాడు. "ఆమె తలచుకుంటే మనమే ఒక పిక్చర్ తీయవచ్చు ఇందూ.వసుధా మీరు బయలు దేరండి నేను కారు తీసుకొస్తాను" అంటూ మామగారివైపు చూడనైనా చూడకుండా వెళ్ళిపోయాడు.

"అంకుల్! పోనీ ఈ ఒక్కసారికీ వెళ్ళొస్తాము. ఆమె స్వయంగా ఫోన్ కూడా చేశారట. అన్నయ్య చెప్పాడు వెళ్ళకపోతే బావుండదు" అంది ఇందు.

"మీయిష్టం వెళ్ళండి" అంటూ వెళ్ళిపోయాడు. నారాయణరావు అయిష్టంగా తన అంగీకారం తెలుపుతూ.

హోటల్ తాజ్‌కోరమండల్‌లో ఏర్పాటైన ఆ డిన్నర్‌కు చాలా మంది చిత్రప్రముఖులు హాజరయ్యారు. శ్రీహర్ష స్వయంగా, దగ్గరుండి తన చేయి పట్టుకు తీసుకువెళ్ళి "ఇందూ:ఇదిగో నా నిజ జీవిత హీరోయిన్ గీత." అంటూ భార్యను పరిచయం చేశాడు.

గీత మాట మాటకీమధ్య శ్రీహర్షను గురించి 'మీ అన్నయ్య! అంటూ కబుర్లు చెబుతుంటే శ్రీహర్ష చిద్విలాసంగా నవ్వుతూ భార్యకు వంత పాడటం చూసిన ఇందుకు ఆ వాతావరణంలో ఎంతో కృత్రిమత్వం వున్నట్లు మొట్ట మొదటిసారిగా అనుభూతి పొందింది.

ఇంతలో అటుగా వచ్చిన ప్రియాదేవి ఇందుప్రియను చూడగానే ఎంతో ఆప్యాయంగా "హల్లో! ఇందుప్రియవు నువ్వేకదూ!" అంటూ చెయ్యి పట్టుకోవడంతో ఆమె ప్రియాదేవి అని తెలియని ఇందు అయోమయంగా తల వూపడం చూసిన శ్రీహర్ష పెద్దగా నవ్వుతూ ప్రియాదేవి వీరే ఇందూ! నీకు పరిచయం లేదా! అనడంతో చప్పున "ఓ అయామ్ సారీ మేడమ్. నేను మిమ్మల్ని ఇంతకు ముందెప్పుడూ చూడలేదు. అందుకే గుర్తు పట్టలేకపోయాను" అంది ఇందు.

"కానీ నిన్ను నేను చూడకుండానే గుర్తుపట్టాను చూశావా? అని మృదువుగా చేయి నొక్కుతూ. ఆప్యాయంగా తెచ్చిపెట్టుకున్న మర్యాదలు కాకుండా మనస్ఫూర్తిగా "హర్షా" ఎంజాయ్ యువర్ సెల్ఫ్. ఇప్పుడే వస్తాను" అంటూ ఇందుచేయి పట్టుకొని తనతో తీసుకెళ్ళడం చూసిన అందరి కళ్ళూ ఈర్ష్యగా చూడటం, ఇందు దృష్టిని దాటిపోలేదు. ఏదో మాట్లాడాలని ముందుకు రాబోయిన గౌతమ్‌ను "అటుప్రక్క డ్రింక్స్ ఎరేంజ్ చేశాను గౌతమ్ వెళ్ళి జాయినవ్వండి" అంటూనే గబగబా ఇందుని తీసుకొని ఒక మూలగా వేసివున్న టేబుల్ దగ్గర కూర్చోబెట్టింది. ఆ టేబుల్ మిగతావాటికి దూరంగా కొంత ప్రత్యేకంగా కనిపించడంతో ఇందుకు అయోమయంగా అనిపించింది "ఇదేవిటి? ఇంతకు ముందే న్నడూ, కనీసం చూడనైనా చూడని తనపై ప్రియాదేవికి, ఈ అభిమానమేవిటి? ఇదికూడా తన అదృష్టంలో ఒక భాగమేనేమో." అనుకుంటూ తనలో తానే నవ్వుకోవడం గమనించిన ప్రియాదేవి.

"ఇందూ! నీతో చాలా విషయాలు మాట్లాడాలని వుంది. కానీ, ఈ పార్టీలో, ఇప్పుడు మాట్లాడటం అంతతేలికైన విషయం కాదు. నువ్వీ పరిశ్రమలోకి నీ యిష్టంతోనే వచ్చావా మీవాళ్ళెవరైనా తీసుకొచ్చారా."

మీకా అనుమానం ఎందుకు కలిగింది? నా యిష్టంతో మా అమ్మా నాన్నల్ని ఒప్పించే ఈ రంగంలోకి వచ్చాను. ముభావంగా ఆ టాపిక్ ఇష్టంలేనట్లు ధ్వనించింది ఇందు కంఠం.

"ఓ. కే అలాఅయితే సరే, కానీ నీకీఫీల్డ్ ఎలావుంది? కరెక్టుగా చెప్పు"

"సారీ మేడమ్! మీరు నన్నీ ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారో నాకర్థం కావడంలేదు. ఈ ఫీల్డు బావుండకపోతే నేనిక్కడ ఎందుకుంటాను?"

"ప్రశ్నకు మరో ప్రశ్న సమాధానం కాదమ్మా."

"నీకంటే పెద్దదాన్ని ఈ ఇండస్ట్రీ ఏవిటో తెలిసినదాన్ని అందుకే ఇక్కడి తోడేళ్ళమధ్య నువ్వు అనాఘ్రాతపుష్పంగా బయటపడలేవన్నదే నా బాధ"

"మేడమ్: మీరు....మీరు నా గురించి బాధపడటమేవిటి?"

"నిన్ను గురించని కాదమ్మా! కొత్తగా ఈ పరిశ్రమలోని రంగులు చూసి. హంగులకోసం ఆరులు చాస్తూ వచ్చే ప్రతి ఆడపిల్లను గురించి నేను బాధపడతాను. వింటే వాళ్ళకు నేను చెప్పగలిగింది చెప్పి మనసు మార్చడానికి ప్రయత్నిస్తాను "

"దానివల్ల మీకేం లాభం?"

"నాలా మరో ఆడపిల్ల బలి కాకుండా వుంటే నాకెంతో ఆత్మ సంతృప్తి మిగులుతుంది. అంతకంటే నాకేం లాభం కావాలి?"

"మీ ఆశయం గొప్పదే కానీ ఇండస్ట్రీలోకి వచ్చినవాళ్ళంతా పాడై పోతారని మీ ఉద్దేశ్యమా?"

సూటిగా అసలు మాట అడుగుతున్న ఇందు కంఠంలో కొద్దిగా కోపం తొంగిచూడటం ప్రియాదేవి దృష్టిని దాటిపోలేదు. "టేకిట్ ఈజీ: ఇందూ! నా ఉద్దేశ్యాలు కావు. స్వానుభవాలన్న విషయం ముందుగా నువ్వు గుర్తించాలి "

